# గాఢానురాగం

"ఎక్కడికమ్మా! ఇలాగ అభిసారికలా బయలుదేరుతున్నా వీ చీకటి వేళ!"

"కామదేవాయతనానికి"

"అది నాకు తెలియకపోలేదులే! ఇంతగా చీకటిపడ్డాక బయలుదేరా వేమని నే నడిగేది!"

"స్వామి కల్యాణ మహోత్సవం కాస్త కళ్ళారా చూచివత్తామని!"

"కాదు! నీ వెందుకు బయలుదేరి వెళుతున్నావో నే నెరగ ననుకున్నావా?"

అని గట్టిగా నిలబెట్టి అడిగింది రత్నావళిని ఆమె చెలికత్తె అపరాజిత. రత్నావళి ప్రశ్నతో తెల్లబోయింది అయినా ఏమీ ఎరగనట్టే అమాయకంగా ఆశ్చర్యం నటించింది:

"అంత తెలిసినప్పుడు వేరే నన్నడుగడ మెందుకో!" అని రత్నావళి పక్క నేపూల సజ్జలోని వకుళమాలిక తీసి ఒయ్యారం ఒలకబోస్తూ సిగలో తురిమింది

అపరాజిత ముక్కుమీద వేలు వేసుకొని అలాగే విస్తుపోయి చూసింది:

"కాదుగాని రత్నావళీ! గొప్పఇంటి బిడ్డవు! నీకీ సాహసం తగదుసుమా!"

రత్నావళి ఇంకా అలాగే గుంభనగా ఏమీ ఎరగనట్టొకమారు బొమముడి విరిచింది:

"ఏ సాహసం?"

"చాల్చాలులే! నీ నటన! ఈ మధ్యన మీ యిద్దరి హావభావచేష్టలు నేను గమనించడం లేదనుకొన్నావా? నేనన్నీ ఒక కంట కనిపెట్టి చూస్తూనే ఉన్నానులే! నిన్న నేను దేవాయతనానికి రాలేదని అనుకున్నావేమో! నీ వెనకాలే వచ్చి మీ ఇద్దరి గుసగుసలు పూర్తిగా విన్నాను... తెలిసిందా?"

ఆ మాటతో రత్నావళి ముఖం గాగా వెలవెలబోయింది. అయినా ఆమె ఇంకా లేని ధైర్యం నటించడం మానలేదు.

"ఉత్తిది! అంతా అభూతకల్పన! నేను నమ్మను."

"మీ సంకేతం కూడా చెప్పమన్నావా? అయితే చెబుతున్నాను విను! స్వామి కళ్యాణమహోత్సవసమయంలో సరీగా మంగళసూత్రధారణ కాగానే నీవా నాగరశ్రేష్ఠితో ఆయన భవంతిప్రాంగణంలో అడుగుపెట్టి తీరతానని మాట ఇచ్చావు?... అవునా? ఇప్పు డేమంటావు!"

ఆ మాటతో రత్నావళికి తన పరాజయం అంగీకరించక తప్పలేదు:

"సరేగాని మే మిద్దరమే గాని అక్కడ ఎవరూ లేరనుకున్నానే! ఇదంతా నీ కెలా తెలిసింది. నీ వప్పు డెక్కడ నిలబడ్డావు?"

"మంటప స్తంభం మాటున! దాని కేమిగాని నేను చెప్పిన దంతా అక్షరాలా నిజమేనా?"

ఆ ప్రశ్నతో రత్నావళి వంచిన తల మరి పైకెత్తలేదు అలాగే తలవంచి ఒక్క వేడి నిట్టూర్పు విడిచి పెట్టింది:

"నీవు చెప్పింది నిజమే!"

ఆ మాటమీద అపరాజిత సన్నసన్నగా చీవాట్లు పెట్టింది:

## ప్రాచీన గాథాలహరి

"రత్నావళీ! పాలవంటి శ్రీ చందనశ్రేష్ఠి వంశంలో పుట్టావే! అభిజాత్యానికి పేరెక్కిన వజ్రశ్రేష్ఠి భవంతిలో అడుగుపెట్టావే! నీ భర్త రత్నశ్రేష్ఠి నీవంటే పంచప్రాణాలు ఇస్తూ నిన్నెంతో ఆప్యాయంగా చూచుకుంటున్నాడే! నీ వీ విధంగా మీ కులగౌరవం అంతా ఒక్కమారుగా మంటగలిపివెయ్యడం భావ్యమేనా? నా మాట విను! కొంచెం నిదానించుకో!"

ఆ సదుపదేశంతో రత్నావళి శిరస్సింకా కిందికి వంగిపోయింది:

"అపరాజితా! నే నివ్వన్నీ ఆలోచించలేననుకొన్నావా? కాని నేను నాగరశ్రేష్ఠిని ఆ కళ్యాణోత్సవంలో ఏ క్షణంలో చూచానో అప్పటినించీ నామనస్సులాగయిపోయింది. నేనేం చెయ్యను! ఇవి చేతులు కావు! కాళ్ళనుకో! ఇక పాలముంచినా నీటముంచినా నీదిభారం!"

అని రత్నావళి ఎంతో ఆప్యాయంగా అపరాజిత రెండు చేతులు పట్టుకుని అతిదీనంగా బతిమాలింది. అయినా అపరాజిత ఆమె మాట వినలేదు. ఆమె రెండు చేతులతోను అతిదీనంగా పట్టుకున్న తన రెండు చేతులూ ఒక్కమారుగా విదిలించి వేసింది:

"చాల్చాలులే! ఊరుకో! ఎవరైనా వింటే నవ్విపోతారు!"

అని గట్టిగా కసిరింది. ఆ తిరస్కారంతో రత్నావళికి తలకొట్టివేసినటయింది ఆమె అలాగే దిగాలుపడిపోయి పులుకూ పులుకూ అపరాజితవైపు చూచి మళ్ళీ ఉసూరుమని ఒక దీర్ఘనిశ్వాసం విడిచి పెట్టింది:

"అపరాజితా! ఎంతగా మళ్లించినా నా హృదయం అవశమై పోయిందే! మరింక నే నేమి చెయ్యగలను!"

అని అతిదీనంగా బతిమాలుకుంటూ అపరాజితవైపు చూచింది రత్నావళి కంఠంలో గద్గదిక పొడ చూపింది క్రమంగా రెండు కళ్ళలోను రెండు కన్నీటిబిందువు లుదయించాయి. అవిక్రమంగా రెండు పెద్ద ముత్యాలై నెమ్మది నెమ్మదిగా రెండు చెంపలమీద దిగజారాయి:

"ఈ బుడిబుడి దీర్ఘాలకేమిలే! ఎల్లాగో అలాగ మనసు నిలవరించుకో! ఇంత మాత్రానికే ఇలాగ బెంబేలుపడిపోతే ఎలాగ? మగవాలి కింతటి తెగింపు తగదుసుమా!"

ఆ మాటతో రత్నావళి గొంతెండిపోయింది అయినా సన్నగా గొంతు సవరించుకుంది:

"అపరాజితా! నే నెన్నో విధాల మనస్సు మళ్ళించి వేసుకోవాలనే నిశ్చయించాను. కాని రాత్రింబగళ్ళనుక్షణము ఆయన నీడ నన్ను వెన్నాడుతున్నట్టే ఉంది. నా బ్రదుకంతా ఒక దుర్భరభారంగా మారిపోయింది. ఆయన ఒక్కమారు కళ్ళబడగానే ఆ బరువంతా తీరిపోయి, హఠాత్తుగా ఆకాశాని కెగిరిపోయినట్లుంటుంది. ఇక నే నేమి చెయ్యగలనో చెప్పు?"

ఆ విధంగా బతిమాలిన తరవాత అపరాజిత నిశ్చలంగా రత్నావళి కేసి చూసింది. రత్నావళి ఆమె మనసు ఇంకా కొంచెం కరిగించడాని కదే అదనని కనిపెట్టింది:

"ఆయనను చూచినప్పటినించీ నాలో ఏదో అంతర్గతజ్వరం కాస్తున్నట్టే ఉంది. నా అనురాగబలం అలాంటిది. ఇదేమి దురదృష్టమో మరి నేనేమి చెయ్యను!"

అయినా ఇంకొక క్షణంవరకు అపరా

పి. గణపతి శాస్త్రి

# ★ గాఢానురాగం ★

జిత ఆమెకేసి అలాగే గమనించి చూచింది:

"నీ వేదో వల్లమాలిన గాఢానురాగంతో తల్లడిల్లి పోతున్నానని భ్రమిస్తున్నావుగాని అసలిది అనురాగం కానే కాదు!"

"అయితే ఏమిటిది?

"కేవలం అనురాగ భ్రమ, పైగా ఆత్మవంచన; అంతే!"

"నీకెలాగ తెలుసును!"

"ఒకసారి పరీక్షగా కళ్ళలోతులు పరిశీలిస్తే అది ఎంతటి గాఢానురాగమో ఇట్టే కనిపెట్టగలను! తెలిసిందా? మీ ఆయన వెంటలేకుండా దేశాంతరం వెళ్ళడం వల్ల తాత్కాలికంగా నీకీ మతిభ్రమణం బయలుదేరింది అంతేగాని ఇది అనురాగం మాత్రం కాదు తేనిపోని దానికోసం నీవెందుకింత రొష్టుపడతావు? నా మాట విను. కొస్త తమాయించుకో! చేతులారా పండంటి కాపరం పాడు చేసుకోకు!"

ఆ ఉపదేశం అంతా విని రత్నావళి అలవోకగా సాధిక్షేపంగా ఒక చిరునవ్వు విరజిమ్మింది:

"అపరాజితా? నీకెప్పుడైనా ఎవరిమీదనైనా కొంచెం గాఢానురాగం కలిగిందా?"

"ఎందుకలాగడుగుతున్నావు?"

"ముందు నా ప్రశ్నకు సమాధానం చెప్పు."

"ఆ కలిగింది! ఇంతకంటె పదివేలింతలు ఎక్కువ గాఢానురాగమె కలిగింది. చివరికి నే నాయన్నే వివాహం చేసుకున్నాను. అప్పటినించీ నా మనస్సులో మరి అన్యచింతే బయలుదేరలేదు. తెలిసిందా?"

"ఉత్తది! అబద్ధా లాడుతున్నావు! ఆ మాత్రం గాఢానురాగం చవిచూచివుంటే నీవింత నిర్దాక్షిణ్యంగా కఠినశిలలాగ మాట్లాడవు. అంతే!"

దానిమీద అపరాజిత పక్కుమని ఒక్క నవ్వునవ్వింది. అపరాజిత ప్రౌఢయః పరిపాకం బాగా చవిచూచింది. రత్నావళికి పట్టుమని ఇంకా ఇరవయ్యోయేడు అయినా దాటలేదు! అందుచేతనే అపరాజితకంత నవ్వు వచ్చింది:

"ముక్కుపచ్చలారని దానవు నీ వేదో గాఢానురాగంతో వేగిపోతున్నానని భ్రమిస్తున్నావే! ఈ విషయంలో నేనొక పరీక్ష చేస్తాను గాని, ఆ పరీక్షకు నిలబడగలవా?"

"ఏ పరీక్ష?"

నీ అనురాగం ఎంతటి గాఢమైనదో కొంచెం పరీక్షిస్తాను?"

రత్నావళికూడా పక్కుమని నవ్వింది:

"ఎలాగ పరీక్షిస్తావు?"

"నీకొక చిన్నకథ చెబుతాను. తరవాత నిన్ను కొన్ని ప్రశ్నలడిగి పరీక్షిస్తాను"

"ఎందుకీలాగ పరీక్షించడం?"

"ఇప్పుడే చెప్పానుగా! నీ గాఢానురాగం లోతెంతో పరీక్షించడానికని!"

"ఆ పరీక్షలో నేను నెగ్గితేనో?"


"నేనే స్వయంగా నిన్ను తోడుకుపోయి నీ ప్రాణేశ్వరుని శయ్యాగారంలో ప్రవేశపెడతాను సరిగదా?"

"నిజంగా నేనా? ఇదంతా తప్పించుకునేదానికే ఈ విషంగా పన్నాగం పన్నుతున్నావా?"

"నిజంగానే! నాకంత పన్నాగం పన్నవలసినంత అవసరం ఏమివచ్చింది? నాకిష్టం లేకపోతే బాహాటంగా నే ఇది వల్లకాదని చెప్పిఉందును నీ అనురాగపరీక్ష కోసమే నేనీకథ చెబుతున్నాను."

"నన్ను చంపుకుతిన్నట్టేనా?"

"ఆ నిజంగా నిన్ను చంపుకుతిన్నట్లే!"



మళ్లీ రత్నావళి కొంచెం ఆలోచించింది:

"ఒకవేళ నేనా పరీక్షలో ఓడిపోతేనో!"

"ఓడిపోతే నీకు కలిగింది గాఢానురాగం కాదన్నమాట!"

"కాకపోతే!"

"నీవిక ఈ గుమ్మం కదిలి వీధిలోకి వెళ్లడానికి వల్లపడదు! తెలిసిందా?"

"ఏమో! నన్నేదో మోసగించాలని ప్రయత్నిస్తున్నావేమో. నాకీ కథా వద్దు! పరీక్షా వద్దు! నాదారిని నన్ను పోనీ!"

"ఏదో గాఢానురాగంతో వేగిపోతున్నాననీ నీ హృదయవేదన ఇంకెవరికీ తెలియదనీ ప్రగల్భాలు పలికావే! ఇంతమాత్రాని కా ప్రగల్భాలెందుకు? ఆ మాట మొదటే చెప్పలేక పోయావా? నీ వ్యవహారం అంతా నేను మొట్టమొదటే గ్రహించానులే!"

"ఏ వ్యవహారం?"

"నీ అనురాగము, నీ గుండె అంతటి తేలిక కావని!"

ఆ ఎత్తిపొడుపు రత్నావళికి బలెంలా పొడుచుకుంది. వెంటనే బింకంగా అడిగింది:

"అయితే ఈ కథా పరీక్ష ఎంతసేపు జరుగుతుంది?"

"ఎంతోసేపా! ఒక్క గడియ చాలు!"

"నేను కల్యాణ సమయానికి ఆయన భవంతికి వెళ్లే అవకాశం ఉంటుందా?"

"ఓ మహారాజులాగ. కాని నీవా పరీక్షలో నెగ్గితేనే అక్కడికి వెళ్లడం! తెలిసిందా?"

"అలాగే! కథ మొదలుపెట్టు!"

"ఇలాగ ఆదరా బాదరాగా విన్నావంటే పరీక్షలో నెగ్గుకురావడం చాలా కష్టం. బాగా జాగ్రత్తగా వినాలి మరి!"

"అయితే ఒక్క నిమిషం ఆగు!"

అని రత్నావళి తొందరగా భవంతి లోపలికి వెళిపోయింది.

## ౨

కార్తిక కౌముది పలచ పలచని గోష్ఠీరంలా ప్రపంచంఅంతటా ప్రసరించింది. రత్నశ్రేష్ఠి భవంతి అంతా ఆ వెన్నెల వెలుగు వెలువలో ఒక పెద్దనౌకలా నెమ్మది నెమ్మదిగా తేలింది. వెన్నెల వెలుగులు లతానికుంజాల నల్లని నల్లని నీడలలో తెల తెల్లని పూలగుత్తుల్లా మెరిసిపోయాయి. ఆకాశంనిండా మంచుతెరలు నిశ్చలంగా వేలాడాయి. దూర దూరంగా దేవాలయంలో కల్యాణసన్నాహం మంగళ తూర్యాలు వినవస్తున్నాయి. ఆ మంగళ తూర్యాల ప్రతిధ్వనులు రత్నావళి హృదయంలో మంద్ర మంద్రంగా ప్రతిధ్వనించాయి. ధారానగరం అంతా ఆ లేత లేత వెన్నెల వెలుగుల్లో వేలాడే మంచుతెరలలో దృశ్యాదృశ్యంగా భాసించింది. జవ్వనమవే చలి ప్రాణుల హృదయాలలో వెచ్చవెచ్చని అనురాగగుగ్గం పొంగించింది.

రత్నావళి తన అభిసారికా వేషం అంతా ముగించుకొని ముంగురులపై నీలివన్నె కాశ్మీర రత్నాలువ మేలిముసుగుగా ధరించి తిరిగి ఒక నిమిషంలోనే అపరాజిత దగ్గిరికి వచ్చింది. వారిద్దరు సుఖంగా ఒక రత్నకంబళంమీద కూర్చున్నారు. రత్నావళి ఉజ్జ్వలవేషం చూసి అపరాజిత కన్నగిటింది:

"నీ ధోరణి చూస్తే తప్పకుండా ఈ విషమపరీక్షలో నెగ్గగలననే ధీమాతోనే వచ్చినట్లున్నావే!"

"దానికేమితే. అనవసర కాలక్షేపంలోకి దింపి కాలహరణం చేద్దామని చూస్తున్నావేమో. నీ పరీక్ష కానీ!"

అపరాజిత అంగుకుంది:

"అయితే కథ ప్రారంభించమన్నావా?"

"త్వరగా ప్రారంభించు అయితె ఈ కథ నీ స్వకపోలకల్పితమా? ఎక్కడైనా జరిగిందా?"

"నేనేమి కల్పించడం లేదు అంతా నా కళ్ళ కెదురుగుండా జరిగిందే!"

"ఎక్కడ?"

"ఈ ధారా నగరంలోనే!"

"ఈ ధారా నగరంలోనా? ఎప్పుడు జరిగింది?"

"అంతా ఇంచుమించుగా ఇరవై ఏళ్ళవుతుంది. అప్పటికి నీవింకా పుట్టనే లేదేమో!"

"మరి నీ వప్పుడెక్కడ ఉండే దానవు?"

"ఈ కథ జరిగిన భవంతిలోనే దాదిగా ఉండేదాన్ని!"

"ఎవరికి?"

"కాంచనమాలకు"

"అయితే ఆ కాంచనమాలే ఈకథకు కథానాయిక అన్నమాట!"

"అవును!"

"ఆమె ఇప్పుడెక్కడ ఉంది?"

"కథ మొదటి నించీ చెప్పనీయకుండా అడ్డు తగిలితే ఎలాగ? కథ కొంచెం మొదలు పెట్టి చెప్పనీ!"

"అయితే కానీ మరి!" అని రత్నావళి మేలిముసుగు ఒళ్లంతా కప్పుకుని ఎంతో ఆత్రంగా కూర్చుంది. అపరాజిత కథ మొదలు పెట్టింది:

"పాపం కాంచనమాలను తలుచుకున్నప్పుడల్లా ఆమె నా కళ్ళలో మెదులుతున్నట్టే ఉంటుంది. ఆమె కేవలం బంగారపు బొమ్మ! ఎంత పలకరించినా చిరునవ్వులతోనే సమాధానం చెప్పేది. సన్నగా కిలాకిలా నుండేది."

"కథ చెబుతానని నాయిక పాదాదిశిరః పర్యంత వర్ణన మొదలు పెట్టావేమిటి?"

కొంచెం విసుగ్గా అడ్డు తగిలింది రత్నావళి

"అదే చెబుతున్నాను. చెప్పనీ! అంతలోనే అడ్డు తగిలితే ఎలాగ!"

అని అపరాజిత మళ్ళీ తన కథ మొదలు పెట్టింది:

"కాంచనమాల అతురాలా కాంచనమాలే అని అందరు ఆమె నెంతో మెచ్చుకొనేవారు. ఆమె మన ధారానగర దండనాయకుడు చండవర్మ కడగొట్టు కుమార్తె. లేక లేక ఆరుగురు మగపిల్లల తరవాత కలిగిన ఆడపిల్ల కదా అని ఆమె నెవ్వరు నేలమీద నడవనిచ్చేవారు కాదు అంత అల్లారు ముద్దుగా పెరిగింది, కాంచనమాల!"

"తరవాత?"

"తరవాత క్రమంగా కాంచనమాలకు పెళ్ళీడు వచ్చింది. అదేమి చిత్రమో గాని ఎన్ని సంబంధాలు తీసుకువచ్చినా ఆమెకేదీ నచ్చనేలేదు"

అని అపరాజిత ఒక్క పెద్ద నిట్టూరుపు విడిచిపెట్టింది. రత్నావళి అడిగింది:

"దానికి కారణం?"

అపరాజిత మళ్లీ కథ మొదలు పెటింది:

"దానికొక పెద్ద కారణమే ఉంది. చండవర్మ మేనలుడు చంద్రవర్మ చిన్నప్పటి నించీ చండవర్మ ఇంట్లోనే పెరిగి పెద్దవాడైనాడు. కాంచనమాలా చంద్రవర్మ లిద్దరు చిన్నప్పుడు కలిసిమెలిసి ఆడుకునేవారు. చంద్రవర్మ తలిదండ్రు లిద్దరు చిన్నతనంలోనే స్వర్గస్థులైనారు. అందుచేతనే చండవర్మ చంద్రవర్మను అల్లారుముద్దుగా పెంచి పెద్దవాణ్ణి చేశాడు——"

"అయితే కాంచనమాలకు క్రమంగా చంద్రవర్మపై అనురాగం బయలుదేరిందన్నమాట! అంతేనా?"

"కథ చెప్పనీ! నే నెరిగినంతవరకు కాంచనమాల ఎన్నడు చంద్రవర్మనే వివాహమాడతానని పట్టుపట్టలేదు. కాని ఎలాంటి సంబంధం తీసుకువచ్చినా తలఒంచుకొని తన కక్కరలేనన్నట్టుగా కంట నీరు పెట్టేది."

మళ్ళీ రత్నావళి ప్రశ్నించింది:

"ఇంతకీ చంద్రవర్మపై ఆమె కనురాగం కలిగిందా? లేదా?"

"రత్నావళీ! నామాటవిని అనవసరంగా అడ్డుదగలకు. నా మానాన నన్ను చెప్పుకుపోనీ!"

రత్నావళి మౌనం వహించింది. అపరాజిత కథ అందుకుంది:

# ★ గాఢానురాగం ★

"కాంచనమాలతల్లి కొంతకాలానికి చంద్రవర్మకు కాంచనమాలపై అనురాగం కలిగిందని గ్రహించింది. కాని ఆమె కాంచనమాలను చంద్రవర్మకివ్వడానికి ఇష్టపడలేదు. ఇక కాంచనమాలమాట! ఆమె అగాధ హృదయరహస్యం అటుపిమ్మట చాలా కాలంవరకు ఎవ్వరికీ తెలియలేదు.

ఒకనాటి సాయంకాలం నేను కాంచనమాలను ఆ ప్రశ్నే అడిగాను. కాంచనమాలను చిన్నప్పటినించీ నేనే పెంచి పెద్దదాన్ని చేశాను. అయినా ఆమె నోరువిడిచి తన హృదయరహస్యం నాకెరిగించలేదు. ఎంతసేపు ఒక టేమాట! నా తల్లిదండ్రులిద్దరు ఎవరిని వివాహం చేసుకోమంటే వారినే వివాహం చేసుకుంటాను దీనిలో నా ప్రమేయం ఏమున్నా ఉందిగనక నా? ఎంతసేపు ఇదే ధోరణి!

ఇక చంద్రవర్మమాట! అతడు చిన్నప్పటినించీ మేనమామ ఒద్దికగా పెరిగాడు. మేనమామకంటె చంద్రవర్మకింక వేరే కావలసినవా రెవరులేరు! అతని మనస్సులో కాంచనమాలపై అనురాగం అంకురించి చిగిర్చినమాట నిజమే! కాని ఏమి చెయ్యగలడు? పైగా మేనమామ భార్యకు కాంచనమాలను తనకిచ్చి వివాహంచెయ్యడం ఇష్టంలేదని గ్రహించివేశాడు.

కాని చండవర్మ కాంచనమాలను చంద్రవర్మకిచ్చి వివాహంచేస్తే బాగుంటుందని అనుకోకపోలేదు. ఒకనాడా విషయం భార్యతో ప్రస్తావించాడు. భార్య ఆమాట విని ఖిన్నురాలై విరుచుకుపడింది:

"నాపిల్లను శుభమల్లే అడుగు పేరు లేని నిర్భాగ్యుడికిచ్చి పెళ్లి చెయ్యాలని మీకెలాగ తోచింది? ఇంతకీ ఏమిచూసి మీరీసంబంధం చేస్తున్నారు. భాగ్యాలా! భోగ్యాలా? ఏమున్నాయి! పట్టుమని పదివేళ్లు నోట్లోకి వెళ్లే తాహతయినా లేదయిరి! ఈసంబంధం చెయ్యడంకంటె నాపిల్లకంఠాని ఉరిబిగించడం మంచిది."

అని ఉరికే ఉత్తపుణ్యానికని బుడిబుడి దీర్ఘాలు ప్రారంభించింది.

చండవర్మ ధారానగరంలో అంతటా చండప్రచండుడని పేరుపొందాడు! కాని ఏంలాభం! భార్యదగ్గర పిల్లిపిల్ల అయిపోతాడు అయినా ఆవేళ కొంచెం సాహసించి, ఏదో పసివాళ్ళిద్దరూ ఒకరొకరంటే ఇష్టపడుతున్నారనీ వారిద్దరికీ వివాహం చేస్తే సుఖపడతారనీ నీళ్లునములుతూ సన్నసన్నగా నసిగాడు. కాని చండవర్మ భార్య దానికంగీకరించలేదు. ససేమిరా వల్లగాదని శఠించింది. మేనలుడికిచ్చి పెళ్లిచేస్తే పిల్లా తను కటకట్టుకుని దిగుడుబావిలో దిగుతామని బెదిరించింది.

చండవర్మ పెద్దకుమారుడుకూడా తల్లితో ఎన్నెన్నోవిధాల చెప్పి చూచాడు. ఎంత చెప్పినా ఆమె దానికంగీకరించలేదు.

భార్యభర్తలిద్దరిమధ్యా ఇలాగ ఝంఝామారుతం చెలరేగుతూంటే కాంచనమాల, చంద్రవర్మ కళ్లనీళ్లు గుక్కుకుని మాట్లాడకూరుకున్నారు. చండవర్మే ఏమీ చెయ్యలేకపోతే ఇక వారేమి చెయ్యగలరు?

ఇలాగుండగా ఇంకొక విడ్డూరం కూడా విరుచుకుపడింది. ధారానగర సైన్యాధ్యక్షుని కుమారుడు విక్రమవర్మ కాంచనమాల రూపురేఖల ప్రశస్తి కర్ణాకర్ణిగా విన్నాడు. ఒకనాడు విక్రమవర్మ రాజవీధిలో తనఉత్తమాశ్వంమీద ఒయ్యారంగా స్వారీచేస్తూ కాంచనమాల సౌందర్యం స్వయంగా తిలకించాడు.

ఆనాటినుంచీ విక్రమవర్మ కాంచనమాలను తప్ప ఇంకెవరినీ వివాహమాడనని భీష్మించుకుని కూర్చున్నాడు. క్రమంగా ఆవిషయం చండవర్మ చెవినిపడింది. అతడేమీ అనలేక వినీవిననట్టుగా మాట్లాడకూరుకున్నాడు.

పాపం కాంచనమాల ఆసంగతి విన్నప్పటినుంచి బాగాచిక్కి శల్యమైపోయింది.

క్రమంగా ఆసంబంధంవ్యవహారం కొంచెం దగిరబంధువులద్వారా కాంచనమాల తల్లికి తెలిసింది. అదివినగానే ఆమె ఒక్కమారుగా ఎగిరిగంతేసింది. కాంచనమాలకన్నివిధాలా అదే తగిన సంబంధమని నిశ్చయించింది. నిజాని కనేక విషయాలలో అది తగిన సంబంధమే.

విక్రమవర్మ తల్లిదండ్రులు మహైశ్వర్యవంతులు! పైగా విక్రమవర్మ తండ్రి ధారానగర సైన్యాధ్యక్షుడు. వారికి అధికారము, వైభవము, ఐశ్వర్యము అన్నీ ఉన్నాయి. విక్రమవర్మకూడా చూడడానికి కొంచెం బాగానే ఉంటాడు.

చండవర్మ మరి భార్యపోరు పడలేక ఆ సంబంధంవైపు కొంచెం మొగ్గుదల చూపించాడు.

అయితే ఆసంబంధం కాంచనమాలకు నచ్చలేదని అతనికి తెలుసును. పైగా కాంచనమాల ఆసంబంధం మాట విన్నప్పటినించీ బాగా పాలిపోయింది. అందుచేత ఒకనాడు చండవర్మ భార్యతో ఆమాట బెదురుతూ బెదురుతూ ప్రస్తావించాడు. భార్య అదివిని పక్కున నవ్వింది:

"ముక్కుపచ్చలారని పిల్ల! తనకి తగిన సంబంధం ఏదో దానికేం తెలుసును? ఏదో చిన్నతనంకొద్దీ మన చంద్రవర్మ అంటే కొంచెం మమకారంతో పడి ఏడుస్తూంది. పెళ్లిచేసిన మరునాటినించీ ఈ మమకారాలన్నీ అవే మాయమైపోతాయి.

అదీగాక చంద్రవర్మ ఈ ఇంట్లో ఉన్నంతకాలము అది అలాగే ఉంటుంది. అందుచేత ఏదో మిష పెట్టి చంద్రవర్మ నిక్కడినించి పంపించి వెయ్యండి! ఆమర్నాడది తనంతట తానే విక్రమవర్మను వివాహమాడడానికి సిద్ధపడుతుంది. ముందెలాగైనా నేను చెప్పిన పని చెయ్యండి. తర్వాత దానిచేత ఒప్పించే పూచీ నాది."

అని చాలా చురుగా సలహా ఇచ్చింది.

ఆ తర్వాత కొన్నాళ్ళకు చంద్రవర్మకు విశాలాపుర దండనాయక పదవి లభించింది.

ఆపని కొంచెం రహస్యంగా చంద్రవర్మ చేయించిందే!

అటుపిమ్మట కొంతకాలానికి చంద్రవర్మ విశాలాపురానికి బయలుదేరి వెళ్ళిపోయాడు.

—ఇంకా వుంది.


## అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIAB-TES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి క్షుపగా దాహం, ఆకలి. తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ ఫారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనవేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలో చక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు. ఇన్ జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.)
P. O. Box No. 587, Calcutta

# గాఢానురాగం

## ప్రాచీన గాథాలహరి

### పి. గణపతి శాస్త్రి

గత సంచిక తరవాయి

3

అంతవరకు కాంచనమాల కథ చెప్పిన అపరాజిత ఒక క్షణం సేపేదో ఆలోచించి ఊరూరుమని దీర్ఘ నిశ్వాసం విడిచిపెట్టింది.

రత్నావళి దూరం దూరంగా కామదేవాయతనంలో ధ్వనించే కళ్యాణతూర్యాల ధ్వని విని అదిరిపడింది:

"అప్పుడే స్వామి కళ్యాణం ప్రారంభమైనట్లుందే!

ఇంకా ఈకథ ఎంతసేపు పడుతుందో?"

అని ఆత్రంగా అడిగింది.

"ఎంతోసేపా! నువ్వు మధ్య మధ్యన అడ్డుప్రశ్నలు వెయ్యకపోతే అరగడియ సేపు పట్టదు. ఇంతకీ నీకి కథ విన సొంపుగా లేదా?"

అని అపరాజిత రత్నావళి వైపొక చిరునవ్వు రేక విసిరింది.

"లేకేమి ఆకాంచనమాల కూడా నాలాంటి దురదృష్టవంతురాలులాగే కనిపిస్తూంది.... సరే దానికేమి గాని ఆ తర్వాతేమైంది?"

అని అడిగి కాంచనమాల ఎంతో ఆత్రంగా అపరాజితవైపు చూసింది అపరాజిత మళ్ళీ మిగిలినకథ అందుకుంది:

"పాపం! కాంచనమాలకు చంద్రవర్మ విశాలా నగరానికి వెళ్ళి పోవడం ఎంతైనా మనఃక్లేశం కలిగించింది అతడు విశాలానగరానికి బయలుదేరి వెళ్ళి పోతూంటే కనుచూపు మేర వరకు ఆమె అతిదెక్కిపోయే అశ్వంవైపు నిశ్చలంగా రెప్ప వాల్చకుండా చూచింది. ఆ సమయంలో నేనామెపక్కనే నిలుచున్నాను. ఆ అశ్వం కనుచూపు మేర దాటిపోగానే ఆమె కళ్ళలోని వెలుగొక్క మారుగా అదృశ్యమై పోయింది!

చంద్రవర్మ విశాల నగరానికి వెళ్ళిపోవడానికి కారణం తన తండ్రి చండవర్మేనని కాంచనమాల గ్రహించి వేసింది. చంద్రవర్మ చండవర్మ మాట కాదనలేక తలవంచుకొని విశాలా నగరానికి వెళ్ళిపోతే— మరి కాంచనమాల ఏమి చెయ్యగలదు?

అటూ పిమ్మట ఇంచుమించుగా ఒకమాసం గడిచిపోయింది.

విక్రమవర్మ తనపట్టు విడవలేదు. కాంచనమాలను తప్ప మరెవరినీ వివాహమాడనని ఆ వివాహం కాని పక్షంలో ఆ జన్మ బ్రహ్మచారిగానే ఉండిపోతాననీ శపథం పట్టాడు.

ఐశ్వర్యాధికారాలలో విక్రమవర్మ తండ్రి చండవర్మ కన్న గొప్పవాడని నే నిదివరకే సూచించాను. పైగా కాంచనమాల తలికి ఆ సంబంధం అన్ని విధాలా నచ్చింది కూడాను. నెమ్మదిగా ఆమె భర్తనుకూడా ఒప్పించింది. ఇంక కాంచనమాలే మిగిలింది. కాని ఆమె క్రమక్రమంగా దారిలోకి రాకపోదని తలికి గట్టినమ్మకం! అయితే కాంచనమాల ధోరణిచూస్తే ఆమె కేమీ పాలుపోలేదు.

ఒకనాడు దీపదీపాలవేళ కాంచనమాల భవంతిలోపల గదిలో ఒక మూల పరధ్యానంగా కూర్చుంది. ఆ గది అంతా బాగా చీకటిగా ఉంది. నే నప్పుడే ఆ గదిలోకి వెళ్ళాను ఎందుచేతనో పరిచారిక లెవరు అక్కడ దీపం పెట్టలేదు. కాంచనమాల ఏదో ఆలోచిస్తూంది ఆమె ధోరణి పరికిస్తే నిశ్చలంగా దేనివైపో చూస్తూన్నట్టు కనబడింది. ఆ సమయంలో కాంచనమాల ఆ గది కంతటికీ అప్పుడే వెలిగించిన కర్పూర దీపంలా కనిపించింది ఆమె అలాగ చీకటిలో ఏకాకిగా పడి ఉండడం చూస్తే నా కడుపు తరుక్కుపోయింది:

ఒక దీపం వెలిగించి ఆ గదిలోకి తీసుకువెళ్ళాను అంతలోనే ఆమె తల్లి కూడా అక్కడికి వచ్చింది. నెమ్మదిగా కుమార్తె పక్కన కూర్చుని తల నిమిరింది:

"కాంచనమాలా! మీ నాయనగారు నేను చెప్పిన సంబంధం నిశ్చయం చేదామనుకుంటున్నారమ్మా!"

అని నిదానంగా కాంచనమాల వైపు చూచింది.

కాంచనమాల మాట్లాడలేదు. తల్లి మళ్ళీ అందుకుంది.

"ఇదిగో! చూడమ్మా! వా ళ్ళన్నివిధాలా మనకన్నా చాలా గొప్పవాళ్ళు. నీకలాంటి సంబంధం వచ్చిందంటే అదంతా నీవు పూర్వజన్మంలో చేసుకున్న పూజా ఫలితమే అనుకో! అదీగాక నీవు చూశావో లేదో గాని విక్రమవర్మకూడా చక్కగానే ఉంటాడు. అన్ని విధాలా మనకదే తగిన సంబంధం. నీవీ సంబంధం చేసుకుంటే బాగా సుఖపడతావు. నా మాట వినమ్మా!"

అని చాలా చాలా నచ్చజెప్పింది. కాంచనమాల ఆ మాటలన్నీ విని తల వంచుకుని కూర్చుంది. అంతేగాని అవునని గాని కాదనిగాని మాట్లాడలేదు కొంతసేపటి కేదో సమాధానం చెప్పబోయి గొంతు సవరించుకుంది.

ఆ పైన నే నందుకున్నాను:

"అమ్మా! కాంచనమాల చిన్నపిల్ల. నోరు విడిచి ఏమని మాట్లాడుతుంది? అమ్మాయి కేది మంచి సంబంధమో మీకు మాత్రం తెలియదు గనకనా? ప్రత్యేకంగా అడగడమెందుకు? మనస్సులో ఉన్నదేనో పైకి చెప్పడానికి సిగ్గుపడుతూందేమో!" అని కాంచనమాలకేసి చూచాను. ఆ నా మాటలువిని కాంచనమాల కొరకొరలాడుతూ చూసింది.

"అయితే ఇది నీకిష్టమేనన్న మాట! మీ నాయనగారితో అలాగని చెబుతాను సరేనా?" అని కాంచనమాల తల్లి లేచి నిలబడింది అంతలోనే చండవర్మ అక్కడికి వచ్చాడు. జిజ్ఞాసా దృష్టితో భార్యవైపు చూచాడు కాంచనమాల తలి చండవర్మను చూస్తూనే సమాధానం చెప్పింది.

"లోలోపల ఇష్టపడినా పైకి చెప్పడానికెందుకో సిగ్గుపడుతూన్నట్టుంది. అయినా ముక్కు, మొహము తెలియని చిన్నపిల్లదానికేం తెలుసును!"

అని అంటే అంటనట్టుగా చప్పరించి వేసింది. తరవాత చండవర్మ భార్యతో కలిసి అక్కడినించి వెళ్ళిపోయాడు.

ఆ తరవాత చండవర్మ ఆ సంబంధమే స్థిరపరిచాడు. సంబంధం స్థిరపడిన తరవాత నాలుగైదు రోజులలో కాంచనమాలా విక్రమవర్మ లిద్దరికీ ఎంతో వైభవంగా వివాహం జరిగిపోయింది.

4

కాంచనమాలకు వివాహమైనా అయిదా




# గాఢానురాగం

మాపాలలో అత్తవారింటికి వెళ్లిపోయింది. చిన్నప్పటినించీ పెంచిన మమకారంకొద్దీ నేను కూడా కాంచనమాలతో కలిసి ఆమె అత్తవారింటికి వెళ్ళాను.

చండవర్మ కాంచనమాల వివాహానికి చంద్రవర్మను అంటీ అంటనట్టుగా పిలిచాడు. అందుచేత చంద్రవర్మ కాంచనమాల వివాహానికి రానేలేదు. అతడు రాకపోవడం ఒక విధంగా మంచిదే అయిందిగాని అందుచేత కాంచనమాల ముఖంలో కేవలం ముభావంతప్ప మరేమీ కనిపించలేదు.

విక్రమవర్మకు కాంచనమాలా చంద్రవర్మల పరస్పరానురాగవ్యవహారం స్పష్టంగా తెలిసిందో లేదో నాకు తెలియదు ఏదైనా కొంచెం చూచాయగా తెలిస్తే తెలిసిఉండవచ్చుననే నా నమ్మిక.

ఏది ఏమైనా అతనికి కాంచనమాలమీద కలిగిన అనురాగం అపారం! అతడొక్క నిమిషమైనా ఆమెను విడిచిపెట్టి ఉండలేకపోయేవాడు!"

అని అపరాజిత అంతలో ఏదోజాపకం వచ్చి హఠాత్తుగా అంతటితో తన కథ ఆపివేసింది.

రత్నావళికి క్రమక్రమంగా కథ మీద ఆసక్తి పెరిగింది. అందుచేత ఎంతో ఆత్రంగా అడిగింది:

'హఠాత్తుగా కథ ఆపివేశావే! ఆతరవాత ఏం జరిగింది'

అపరాజిత మళ్ళీ అందుకుంది:

"రత్నావళీ! వివాహమైన కొంతకాలందాకా మగవారందరు భార్యలంటే వల్లమాలిన మమకారం చూపిస్తారు. కాని తరవాత తరవాత మగవారికి 'భార్య'అంటే గడ్డిపోచకన్నా తేలికైపోతుంది ఆమె ఎంతటి అందకత్తెకానీ! ఎంతటి అనురాగంతోనైనా కాళ్లావేళ్లాపడి వెళ్లాడనీ. అదేమి పాపమోగాని భార్యఅంటే అంత తేలికైపోతుంది!

కాంచనమాలా చంద్రవర్మల అనురాగం విక్రమవర్మకు కొంచెం తెలిసిందే అనుకుందాము. అయినా అతడామెనెప్పుడు కిందనడవనిచ్చేవాడేకాదు!

వివాహమయ్యాక ఇంచుమించుగా ఒక ఏడాది గడిచిపోయింది అయినా కాంచనమాలమీద విక్రమవర్మ అనురాగం అణువంతైనా తగ్గిపోలేదు.

అతడామెకెన్నెన్నో అలంకారాలు, అందమైనచీరలు బహూకరించేవాడు. ఆమె నడిస్తేనే పాదాలు కందిపోతాయేమో అన్నట్టు మాట్లాడేవాడు. ఆమె మనస్సులో

ఏమి కావాలనుకున్నా అవి అమరునాడే ఆమెకళ్ళో వచ్చిపడేవి. విక్రమవర్మ కాంచనమాలపై అంతటి ఆప్యాయత కనబరిచేవాడు:

ఇక కాంచనమాల సంగతి వివాహమైన చాలాకాలంవరకు ఆమె ధోరణి ఏమీ మారలేదు. కాని భర్త విక్రమవర్మ ఆదరాభిమానాలు మారగొన్నకొద్దీ ఆమె ధోరణి కొంతవరకు మారింది

నేనాధోరణికెంతో సంతోషించాను. క్రమంగా ఆమె పెదవులపై చిరునవ్వులపూత ప్రారంభించింది

కొందరు యువతులెలాగఉన్నా సౌందర్యవతులుగానే కనిపిస్తారు విషణ్ణవదనంతో వెలవెలబోతున్నా కాంచనమాలకది ఒక ప్రత్యేకాలంకారంగానే కనిపించేది. ఎంతో బెంగటిలి కృశించిపోయినా ఒక్కరవ్వ చిరునవ్వు మెరిసేసరికి కాంచనమాల ముఖసౌందర్యం వేయిమడుగు లినుమడించేది!

కొంతకాలంపాటు చంద్రవర్మకోసం కుమిలికృశించినా క్రమక్రమంగా కాంచనమాల ఆ విషయంఅంతా మరిచిపోయి స్తిమితపడగలదనీ, కాంచనమాలా విక్రమవర్మల అన్యోన్యత క్రమక్రమంగా వృద్ధిపొందగలదనీ అనుకున్నాను. అది చాలావరకు నేననుకున్నట్టే జరిగింది. కాంచనమాల అత్తింటివారు పుట్టింటివారు ధారానగరవాసులే కనక కాంచనమాల తల్లిదండ్రులుకూడా అప్పుడప్పుడామెను చూచి వెడుతూండేవారు. కాంచనమాల కూడా అడపాదడపా పుట్టింటికి వెళ్ళివస్తూండేది.

ఆతరవాత కొంతకాలానికొక చిన్న సంఘటన జరిగింది. ఒకనాడు చంద్రవర్మ విశాలా నగరాన్నించి కాంచనమాలను చూడాలనే కుతూహలంతో ఆమె అత్తవారింటికి వచ్చాడు.

నేనాసమయంలో కాంచనమాలతో ఏదో పిచ్చాపాటి మాటాడుతున్నాను.

చంద్రవర్మను చూసీచూడడంతో కాంచనమాల తటాలునలేచి నిలబడింది. అత్యెంతో ఆప్యాయంగా ఆదరించింది. ఆ సమయంలో ఆమె ముఖం చూచితీరాలి! ఒక్కసారిగా ఆమెకళ్ళు వేయికర్పూర దీపాలు వెలిగినట్లుగా తళతళా మెరిసిపోయాయి ఆమెశరీరంలో అంతటా ఏదో అపూర్వమైన ఆనంద చైతన్యం ప్రవహించినట్లయింది. కొంచెం కుశల ప్రశ్నాదికం జరిగిన తరవాత కాంచనమాల వ్యంగ్యంగా అడిగింది:

"ఇన్నాళ్లకి నేను కొంచెం జ్ఞాపకం వచ్చానన్నమాట! పోనీ అదే పదివేలు!"

ఆ మాటతో చంద్రవర్మ అదిరిపడ్డాడు:

"అదేమిటి! అలాగ మాట్లాడుతున్నావు?"

"ఏం!"

"నేను నిన్ను మరిచిపోవడ మేమిటి?"


"మరిచిపోకపోతే నా వివాహానికెందుకు రాలేదో!"

"నీ మనస్సు నొప్పించడం ఇష్టం లేక!"

"ఓహో! అలాగా! ఒకవేళ నా మీదగాని కోపం వచ్చిందేమోనని అనుకున్నాను"

"మన్యా నీ మీద కోపం ఎందుకు?"

"అయితే ఈ కోపం అంతా ఎవరి మీద?"


57 ఏళ్లగా ఖ్యాతి గాంచినది.




లోధ్రలో హానికరమైన వేవీ లేవు. సుఖప్రదమైన జీవితానికి ఆరోగ్యాన్ని చేకూర్చడానికి అది గట్టి మందు. కెమిస్టు లందరి వద్ద దొరుకుతుంది.

లోధ్ర స్త్రీల దివ్యౌషధం

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్.
రాయపేట • మదరాసు - 14.

ఆంధ్ర రాష్ట్రము నకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, మెయిన్ రోడ్, విజయవాడ.





# గాఢానురాగం

ఆ ప్రశ్నవిని చంద్రవర్మ గుండెలలో ఉన్న ఊపిరి అంతా ఒక్కసారిగా విడిచి పెట్టాడు:

"కాంచనమాలా! ఎవరిమీద కోపపడితే ఏం లాభం! నేను నీ వివాహానికి రావడం మీ నాయనగారికే ఇష్టం లేదు. అది నీకు మాత్రం తెలియదా?"

ఆ మాటతో కాంచనమాల తల వంచుకుంది:

"పోనీలే! ఇన్నాళ్ళకయినా నా మీద కొంచెం జాలికలిగింది."

అని చంద్రవర్మ విశాలాపురం వెళ్ళి నప్పటి నించీ జరిగిన విశేషాలన్నీ గుచ్చి గుచ్చి అడిగింది.

నేను వారిద్దరికీ కొంచెం సమీపంలో ఉండి ఏవేవో గృహకృత్యాలు నిర్వర్తిస్తూ వారి ధోరణి అంతా ఒక కంట కనిపెట్టి చూస్తూనే ఉన్నాను. వారేవో అనేక విషయాలను గురించి ఎంతో ఉల్లాసంగా మాట్లాడుకున్నారు. వారి మాటలలో ఎన్నెన్నో చిత్ర విచిత్ర విషయాలు దొర్లి పోయాయి! ఒకొక్కప్పుడు వారి సంభాషణ కొక దారితెన్నూ ఉన్నట్టే కనబడ లేదు. నీవెప్పుడైనా ఇద్దరుపసిపిల్లలుమాట్లాడుకునే ధోరణి విన్నావో లేదో! కాంచనమాలా చంద్రవర్మ లిద్దరి ప్రసంగాలు సరిగా ఆ విధంగానే ఒక తుద మొదలు లేకుండా ఎంతో సేపుసాగిపోయాయి వారిద్దరు ఆ సమయంలో ఎంత ఆప్యాయంగా మాట్లాడుకొన్నారు!

అప్పటికి సూర్యాస్తమయం అయింది. మరి కొంతసేపటికి విక్రమవర్మ, వృద్ధులైనఅతనితల్లి దండ్రులు అక్కడికి వచ్చారు. విక్రమవర్మ చంద్రవర్మ నెంతో ఆదరించి గౌరవించాడు. చంద్రవర్మ యెడల అతడు కనబరిచిన ఆదరాభిమానాలు చూస్తే నాకే ఆశ్చర్యరం వేసింది. విక్రమవర్మ చంద్రవర్మనింకొ నాలుగైదు రోజుల వరకు తమ ఇంట ఉండవలసిందని బలవంత పెట్టాడు. కాని చంద్రవర్మ అక్కడ ఒకటి రెండు రోజులకంటె ఎక్కువ ఉండలేదు. ఆ తరవాత అతడు మేనమామ చండవర్మ ధవంతికివెళ్ళి అక్కడ రెండుమూడు రోజులుండి తిరిగి విశాలాపురం వెళ్లిపోయాడు. విశాలాపురానికి వెళ్ళిపోయేముందు మళ్లీ ఒక సారి వచ్చి కాంచనమాలను చూచి మరీ వెళ్లాడు.

అటు పిమ్మట నాలుగైదు మాసాలలో

కాంచనమాల బాగా చిక్కి శల్యమై పోయింది. కారణమేమో ఎవరికీ తెలియ లేదు. ఆ రోజుల్లో విక్రమవర్మ ఆమెనొక నిమిషమైనా విడిచిపెట్టకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉండేవాడు. ఎందరెందరినో ధారానగర రాజవైద్యులను పిలిపించి కాంచనమాలకనేకవిధాలుగా వైద్యాలు చేయించాడు. ఏ వైద్యం చేసినా కాంచనమాల నాలుగు రోజులపాటారోగ్యంగా ఉన్నట్టు కనబడేది. ఆ తరవాత అదేవ్యాధి మళ్లీ మొదటికి వచ్చేది.

కాంచనమాల క్రమక్రమంగా మంచం పట్టింది. విక్రమవర్మ పరిచారికల నేర్పాటు చేసి ఎంతో శ్రద్ధగా ఆమెకు పరిచర్యలు చేయించాడు. అహర్నిశలు ఆమె సన్నిధినే కూర్చుండి పరిహాస ప్రసంగాలతో ఉల్లాసంకలిగిస్తూ ఆమెతో బాటు కాలక్షేపం చేసేవాడు.

కాంచమాలవ్యాధి క్రమక్రమంగా ఎక్కువైనట్టే కనబడిందిగాని, తగ్గే సూచనలేవీ కనిపంచలేదు. ఎన్ని వైద్యాలు చేయించినా తాత్కాలికంగానే కొంచెం ఉపశమించినట్టు కనిపించేది. ఆ వ్యాధి ఏమిటో ఎవరికీ తెలియలేదు.

ఒకనాటిరాత్రి నేను, విక్రమవర్మ కాంచనమాల శయ్యకు సమీపంలోనే కూర్చున్నాము కాంచనమాల పరిస్థితి ఏమీ బాగాలేదు. విక్రమవర్మ ఆమె దుర్బలతనోరశి చూచి ఉసూరుమని ఒక్క నిట్టూర్పు విడిచిపెట్టాడు :

"కాంచనమాలా! నీ వంట్లో ఎలాగుంది? కన్నెత్తి నాతో మాట్లాడవేమి? అయ్యో! నానాటికీ ఇలాగయిపోతున్నావేమిటి? మా వారందరితోటి పెద్దయుద్ధంచేసి, ఏరికోరి నిన్ను వివాహం చేసుకున్నాను. అదేమి పాపమో గాని ఆనాటినించీ నీవీ విధంగా చిక్కి శల్యమై పోతున్నావు! ఇదంతా నా దురదృష్టమే! నేను పూర్వజన్మంలో చేసుకున్న పుణ్యం ఇంతే!"

ఆ తరువాత కొంచెం గద్గద భారంవల్ల అతని నోటమాట పెగలలేదు.

కాంచనమాల ఒక్కసారి కన్నెత్తి అతని కేసి చూసింది. ఆమె నేత్రాలర్థనిమేషం వరకు అలాగే నిశ్చలంగా ఉండిపోయాయి తరవాత ఆమె రెండు కనుగొలుకులనుండీ బొట బొటా వేడి కన్నీరు ప్రవహించింది. కాంచనమాల కంఠం గద్గద భారంతో వణికి పోయింది :

"ఆదురదృష్టం మీది కాదు. నాది! నేను మీవంటి వారికి తగను! ఇల్లా జీవచ్ఛవంలా జీవించడంకంటె మరణించడమే మంచిది. నాకోసం మీ రెందు కింత గా శ్రమపడతారు. ఇక నే నాట్టే కాలం జీవిస్తానని తోచదు."

"కాంచనమాలా! అదేమిటి అలాగంటావు! తప్పు! తప్పు!"

అని విక్రమవర్మ కాంచనమాల ముంగురులు నిమురుతూ ఆమె శయ్యమీద కూర్చున్నాడు.

తరవాత కాంచనమాల లోలోపల దుఃఖం నిలవరించుకోలేక వట్టి పసిపాపలా వెక్కి వెక్కి ఏడ్చింది

ఆమె అలాగ కుమిలి కుమిలి దుఃఖించడానికి కారణమేమో మొట్టమొదట మాకెవరికీ తెలియలేదు దుర్బలతవల్ల ఏర్పడిన శరీర మనోదౌర్బల్యాలే దానికి కారణమై ఉండవచ్చునని అనుకొన్నాము.

ఒకనాటి రాత్రి చాలా పొద్దుపోయేదాకా నేను కాంచనమాల మంచం పక్కనే కూర్చున్నాను. చిక్కిశల్యమై పోయిన కాంచనమాల ముఖం ఆ దీపకాంతిలో నక్షత్రకాంతిలో శుద్ధ పాడ్యమి నాటి చంద్రవంకలా మెరిసింది. చిక్కి శల్యమైనా ఆమె ముఖంలో కళాకాంతులు తగ్గలేదు.

నేనక్కడికి వెళ్లిన చాలా సేపటిదాకా కాంచనమాల నేనున్న సంగతి గుర్తించలేదు కొంత సేపటికి నా ఉనికి గమనించింది. నేనామె దగ్గిరికి జేరి మెల్లిగా అన్నాను.

"కాంచనమాలా! నీ ధోరణి చూస్తే ఏదో వల్లమాలిన మనోవ్యాధితో బాధపడుతున్నట్టున్నావు. అదేమిటో కాస్త నా చెవిని వేస్తే తప్పా!"

కాంచనమాల చాలా సేపటి దాకా దానికేమీ ప్రత్యుత్తరం చెప్పలేదు. తరవాత ఏమాలోచించిందో, మరి మెల్లిగా పెదవి కదిపించింది:

"చెపితేమాత్రం ఏం లాభం!"

అని ప్రాణంవిడిచినట్టొక దీర్ఘనిశ్వాసం విడిచింది:

"పోనీ! అదేదో కొంచెం నాచెవిని వేస్తే తప్పా!"

అని ఎంతో ఆప్యాయంగా బ్రతిమాలుకొన్నాను.

చిట్టచివరికి కాంచనమాల సమాధానం చెప్పింది:

"అపరాజితా! నీవు నాకు చేసేపరిచర్యకేమి చేసినా నీ ఋణం తీర్చుకోలేను. ఇక ఈ ఒక్క ఉపకారం చేస్తివా నీకెంతైనా ఋణపడి ఉంటాను. నేనిక ఆట్టే కాలం జీవిస్తానని తోచదు. ప్రాణాలువిడిచేముందు చంద్రవర్మనొక్కసారి కళ్ళారా చూడాలని ఉంది. అంతే! మా వాళ్ళందరు అప్పుడప్పుడు నన్ను చూడడానికి వస్తూనే ఉన్నారు గదా. నాకిక కోరికలేవీ లేవు."

అని ఇక మరి మాట్లాడలేక కళ్ళు వాల్చింది. అంతలో విక్రమవర్మ అక్కడికి వచ్చాడు. ఆమె పరిస్థితి చూచి అతనలాగే దిగాలుపడి పోయాడు. నేను కొంచెం తటపటాయిస్తూ విక్రమవర్మతో అన్నాను:

"కాంచనమాల పరిస్థితిఏమీ బాగాలేదు. ఒక సారి మన వాళ్ళకీ, చంద్రవర్మకీ కబురు పంపిస్తే మంచిదేమో."

వెంటనే విక్రమవర్మ కాంచనమాల తల్లిదండ్రుల కావిషయం కబురు పంపించాడు. ప్రత్యేక దూత ద్వారా చంద్రవర్మకుకూడా వర్తమానం పంపించాడు.

—సశేషం.

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాశ్మీర్-కుసుం
శ్రేష్ఠమైన నూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
దురద, గజ్జలు, కాల్లు, మొటిమలకు
సాండల్ ఫేస్ పవుడర్
నంజన్‌గూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 54 ఆయుర్వేద ఔషధములు.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.

దేశసౌభాగ్యానికి జాతీయ ప్రోత్సాహము ఎంతో అవసరం
అలాగే ఆంధ్రాభ్యుదయానికి ఆంధ్ర సంస్థలను ఆంధ్రులు
ప్రోత్సహించుటకూడా చాలా అవసరం.
ఎల్లవేళలా మీ ఆరోగ్య రక్షణకు వలయు సమస్తమందులను
సరసమైన ధరలకు విక్రయించు ఏకైక
ఆంధ్ర సంస్థ
స్వామి సన్స్
మందుల వ్యాపారులు
అబీడ్ రోడ్డు, హైదరాబాదు, (దక్కన్.) ఫోన్: 5498

# గాథానురాగం

## ప్రాచీన గాథాలహరి

**పి. గణపతిశాస్త్రి**

౬

గతసంచిక తరవాయి

కాంచనమాల రుగ్మతపరిస్థితి విని చంద్రవర్మ ఉరకలు వేసుకుంటూ ధారానగరానికి పరుగెత్తుకువచ్చాడు. ఆమె తల్లిదండ్రులంతకుపూర్వమే విక్రమవర్మ భవంతికి చేరుకున్నారు. విక్రమవర్మ తల్లిదండ్రులుకూడా కాంచనమాల అనారోగ్యపరిస్థితి చూసి గుడ్లనీరు కుక్కుకోవడం ప్రారంభించారు నేను నానాటికీ కృశించిపోతున్న కాంచనమాల దేహస్థితిచూసి ఆమె మరి జీవించదనే అనుకున్నాను

కాని క్రమంగా కాంచనమాల ఆరోగ్యం కొంచెం కుదటపడడం ప్రారంభించింది. ఇంకొక నాలుగైదురోజులు గడిచేసరికి మరి కాంచనమాలకిక భయంలేదని అనిపించింది. తరవాత కొన్నాళ్ళకు కాంచనమాల తల్లిదండ్రులిద్దరు తమ భవంతికి వెళ్ళిపోయారు విక్రమవర్మ తల్లిదండ్రులకుకూడా కాంచనమాలకేమీ భయంలేదని ధైర్యం కలిగింది. అయినా అప్పటినుంచీ వారు కాంచనమాలకింకా బాగా ఆరోగ్యం కలగడంకోసం గృహదేవతలకు పూజాపునస్కారాలు చేయించడం మొదలుపెటారు స్వయంగా తాముకూడాపూజాపునస్కారాలు ప్రారంభించి రాత్రింబగళ్ళా జంజాటంలో పడిపోయారు

చంద్రవర్మ రాకవల్లనే కాంచనమాల ఆరోగ్యం కొంచెం కుదటబడుతున్న సంగతి విక్రమవర్మ గ్రహించకపోలేదు ఆసంగతి చంద్రవర్మకూడా పసిగట్టాడు కాని అతడా పరిసితి గమనించినప్పటినుంచీ బాగా ఇరుకులో పడిపోయాడు. త్వరలోనే తిరిగి విశాలానగరానికి మరలిపోవాలని అనుకున్నాడు

క్రమక్రమంగా కాంచనమాల ఆరోగ్యం ఇంకా బాగా అభివృద్ధి చెందింది మంచంపటిపోయిన కాంచనమాల మళ్లీ లేచి భవంతిలో నాలుగుమూలలా మసలడం మొదలుపెట్టింది.

ధారానగరవైద్యులెవరికీ ఆమె ఆరోగ్యం క్షీణించిపోడానికిగాని, మళ్లీ కోలుకోవడానికిగాని కారణమేమో తెలియలేదు. ఇంకా కొంచెం గొప్ప రాజవైద్యులెవరినైనా పిలిపించి వైద్యం చేయిస్తే మంచిదని ఆ ఇంట్లో ఉన్నవారందరు అనుకున్నారు. విశాలాపురంలో అలాంటి పేరెన్నికగన్న ఘనవైద్యులున్నారనీ వారిని పిలిపిస్తే మంచిదనీ చంద్రవర్మ అన్నాడు. కావలిస్తే వెంటనే తాను విశాలానగరం వెళ్లి ఆ రాజవైద్యులను వెంటనే ధారానగరానికి పిలిపించే ఏర్పాటు చేస్తానని కూడా చెప్పాడు.

ఆ మాట వినగానే కొంచెందూరంలో విశ్రాంతికోసం శయ్యపై ఒరిగిన కాంచనమాల ముఖకవళికహఠాత్తుగా మారిపోయింది పక్కనే కూర్చున్న విక్రమవర్మ అది గమనించినా గమనించనట్లే నటించాడు. చంద్రవర్మ ఇక ఎవరివైపు చూడకుండా గవాక్షం కేసి చూస్తూ కూర్చున్నాడు. కొంతసేపటికి విక్రమవర్మతో వినబడీ వినబడనట్లుగా నెమ్మదిగా అన్నాడు:

"నేను రేపే విశాలాపురానికి బయలుదేరి రాజవైద్యులెవరినైనా ఇక్కడికి పంపిద్దామనుకుంటున్నాను."

ఆమాటవిని కాంచనమాల చంద్రవర్మకేసి రెప్పవాల్చకుండా చూసింది విక్రమవర్మ కొంచెం తటపటాయించాడు.

"పోనీ నేనే విశాలానగరం వెడితే?"

"మీరక్కడి రాజవైద్యుల నెవరినైనా ఎరుగుదురా?"

"ఒక్క వైద్యుణ్ని కొంచెం బాగానే ఎరుగుదును."

"పోనీ నేనుకూడా మీతో వస్తాను!"

"మీ రెందుకు? నేను తిరిగివచ్చేదాకా ఇక్కడ ఉండండి! ఇక్కడ ఎవరో ఒకరుండకపోతే ఎలాగ? మా నాయనగారు బొత్తిగా కాలుకదపలేని స్థితిలో ఉన్నారు! తలవనితలంపుగా ఏదైనా అవాంతరం వస్తే?"

అని విక్రమవర్మ ఆ నాటి సాయంత్రమే విశాలానగరానికి బయలుదేరాడు. వెళ్ళేటప్పుడు ముందుగా కాంచనమాలతో ఆసంగతి చెప్పాడు. ఆమె కొంత సేపటివరకు అతనివైపు కళ్లెత్తి చూడనేలేదు. విక్రమవర్మ మళ్ళీ అడిగాడు:

"నేను బయలుదేరి వెళ్లనా మరి?"

దానిమీద కాంచనమాల మాట విగించింది:

"మీరు వెళ్ళవద్దు!"

"ఎవరో ఒకరు వెళ్ళకపోతే ఎలాగ?"

అని విక్రమవర్మ అలాగే ఆమె వైఖరి గమనించాడు.

"ప్రస్తుతం నాకేమీ భయంలేదు. క్రమంగా నా దేహస్థితి దానంతట అదే కుదటపడుతుంది మీరు లేకపోతే నా కెందుకో గుబులు బయలుదేరుతుంది."

"సరేగాని మళ్ళీ రోగం తిరగబెడితేనో?"

"ఏమైనా సరే! మీ రక్కడికి వెళ్ళడానికి వీలేదు."

అని కాంచనమాల గట్టిగా విక్రమవర్మ చెయ్యిపట్టుకుంది. విక్రమవర్మ ఆమెను బుజ్జగిస్తూ నెమ్మదిగా చేతిపట్టు విడిపించుకున్నాడు:

"కాంచనమాలా! నేను మళ్లీ త్వరలోనే తిరిగివచ్చివేస్తాను ఎంతయినా రెండు మూడురోజులకంటె ఎక్కువ ఆలస్యంకాదు. నన్ను వెళ్లనీ ఏమో! ఎవరి హస్తవాసిలో ఏమి విశేషం ఉందో ఎవరు చెప్పగలరు? అక్కడి వైద్యులెవరయినా వ్యాధి పూర్తిగా నయంచేస్తారేమో. ఎందుకైనా మంచిది. కొంచెంముందుగానే మేలుకోవాలి"

అని విక్రమవర్మ నెమ్మదిగా విశాలాపురానికి బయలుదేరి వెళ్లిపోయాడు. కాంచనమాల అతడు కనిపించినంతవరకు రెప్పపాటు లేకుండా నిశ్చలంగా అతనివైపు చూచింది. తరవాత నీరసంగా కళ్ళు మూసింది. ఆమె కళ్ళు రెండు వేడి కన్నీటిలో తానిపోయాయి.

౭

తరవాత అపరాజిత ఒకటి రెండు నిమిషాలవరకు ఏదో ఆలోచిస్తూ కూర్చుంది. రత్నావళి ఆమె నేదో అడగబోయింది. అది గ్రహించి అపరాజిత మళ్ళీ మొదలుపెట్టింది:

"రత్నావళీ! అదేమి చిత్రమోగాని ఆ మరునాడు కాంచనమాల అభ్యంజన స్నానంచేసి నూతన వధువులా ఎంతో చక్కగా అలంక

## గాఢానురాగం


రించుకొని స్వయంగా గృహదేవతాపూజ చేసింది. అత్తమామలిద్దరికీ ఎంతో భక్తిగా నమస్కరించింది.

ఆతరవాత నాకు నమస్కరించింది. నే నడిగాను.

"కాంచనమాలా! ఏమిటిదంతా? సాక్షాత్తూ కొత్త పెళ్ళికూతురులా అలంకరించుకొన్నావే!"

"నేనీవేళ పుట్టినరోజు!" ఆమాటవిని నేనాశ్చర్యపోయాను. మేమందరము ఆమె దగ్గరగా నిలబడి ఆవిషయమే మరిచిపోయాము. నేను కాళ్ళు కొంచెం వెనక్కి తీసుకొన్నాను 'నాకెందుకమ్మా నమస్కరిస్తావు!'


వచ్చుచున్నది!
రెండు మూతలు గల క్రొత్త
డబ్బా దానిలో మీ డాల్డా శుద్ధముగాను
తాజాగాను ఉండును




- శుద్ధముగాను, తాజాగాను ఉండును—ఎందుకనగా, గాలి దూరని లోపలి సీలు మూత మీ డాల్డాను పూర్తిగా సురక్షితంగా నుంచును.
- శుద్ధముగాను, తాజాగాను ఉండును—ఎందుకనగా, సందు లేకుండా మూయబడిన బైటి మూత—డాల్డాను దుమ్ము ఈగలు పడకుండా కాపాడును.
- తెరచుట చాలా సులభము కూడ—
- మరియు ఖాళీ డబ్బాలు చాల ఉపయుక్తమైనవి.

క్రి. 1, 2*, 5*, 10 పౌన్లు*, డబ్బాలలో డాల్డా అమ్మబడుచున్నది. * రెండు మూతలు గలవి.

డాల్డా గుర్తుగల వనస్పతి




HVM, 282-50 TL


"చిన్నప్పటి నుంచీ నాకు తల్లివైనా తండ్రివైనా నీవే!"

అని కాంచనమాల ఆ పక్కనే కొంచెం దూరంలో నిలబడిన చంద్రవర్మకు కూడా నమస్కరించబోయింది. చంద్రవర్మ 'చిన్నవాణ్ణి నాకెందుకు నమస్కరించడం' అని పక్కకు తప్పుకున్నాడు. కాని అంతలోనే ఆమె అతని పాదాలపై వాలిపోయింది. అలాగ ఒక నిమిషంవరకు అతని పాదాలపై తలవాల్చి మళ్ళీ లేచి తన శయ్యపై కూలబడిపోయింది.

చంద్రవర్మ రెండు పాదాలు కాంచనమాల కన్నీళ్ళతో తడిసిపోయాయి. నేను కాంచనమాల ధోరణి గమనిస్తూనే ఉన్నాను. ఆమె కాశ్మీర శాలువా కప్పుకుని కుమిలి కుమిలి దుఃఖించింది ఆమె హృదయ విదారక శోకధ్వని తలుచుకుంటూంటే నా కిప్పటికీ గుండె తరుక్కుపోతూంది"

అని అపరాజిత ఒక్క నిట్టూర్పు విడిచిపెట్టింది. మళ్లీ ఒకటి రెండు నిమిషాలదాకా ఆమె మరి మాటాడలేదు. రత్నావళి ఎంతో ఆత్రంగా "ఆ తరవాత?" అని అడిగింది.

అపరాజిత మళ్లీ మొదలు పెట్టింది:

"అసలు జరిగిందంతా ఆ తరవాతే జరిగింది ఆనాడు చంద్రవర్మ, నేను కాంచనమాల శయ్యపక్కనే కూర్చున్నాము మా ఇద్దరితోను ఆనాడామె ఎంతో ఉల్లాసంగా మాట్లాడింది. తనంతట తానే ఎన్నో ఛలోక్తులు విసిరింది కాంచనమాల అంత ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండడం నే నెప్పుడు చూడలేదు తరవాత కొంతసేపటికి చంద్రవర్మ వాహ్యాళికి వెళ్ళిపోయాడు కాంచనమాల తల్లి దండ్రు లిద్దరు మళ్లీ సాయంకాల పూజా పునస్కారాలలో మునిగిపోయారు.

నే నొక్కతెనే కాంచనమాల దగ్గర కూర్చున్నాను. చంద్రవర్మ వాహ్యాళికి వెళ్ళిపోయిన తరవాత కాంచనమాల ముఖంలో అంతగా ఉత్సాహోల్లాసాలు కనిపించలేదు ఆమె ఆ వేళంతా కలకలలాడుతూ ఆ భవంతి అంతా తిరిగింది. సాయంత్రందాకా మా ఇద్దరితోను, నవ్వుతూ, పేలుతూ మాట్లాడిందికాని తరవాత ఆమె ధోరణి మారిపోయింది చంద్రవర్మ దగ్గిర లేకపోవడంవల్ల నయితే నేమి, అటూ ఇటూ తిరిగి బాగా అలిసిపోవడంవల్ల నయితే నేమి ఆమె ఆ విధంగా మారిపోయి ఉండవచ్చునని అనుకున్నాను.

తరవాత బాగా చీకటి పడింది. కాంచనమాల తలిదండ్రులు విక్రమవర్మ తల్లిదండ్రులు భోజనాదికాలు ముగించుకొని నెమ్మదిగా విశ్రమించారు.

క్రమక్రమంగా రెండు ఝాములరాత్రి గడిచింది ఇంట్లోవారంతా సుఖంగా నిద్రిస్తున్నారు. చంద్రవర్మకూడా భవంతికి తిరిగి

వచ్చి కాంచనమాల నొకమారాప్యాయంగా పలకరించి ప్రాసాదంమీదికి వెళ్ళిపోయాడు.

నేనక్కడే కాంచనమాల దగ్గర కూర్చున్నాను. కొంతసేపటికి నాకు కునికిపాట్లు వచ్చాయి.

అంతలో కాంచనమాల యమయాతన పడుతున్నట్లుగా మూలగడం మొదలు పెట్టింది. నేను రోగం మళ్లీ మొదటికి వచ్చిందేమోనని భయపడ్డాను. కాంచనమాల పక్కమీద కూర్చుని ఆమె నెంతో ఆప్యాయంగా ఓదార్చాను:

"కాంచనమాలా! ఎందుకలాగ బాధపడుతున్నావు?"

"నా నాలుక పిడచగట్టుకు పోతూంది! నేనే నింక ఎంతోసేపు జీవించను!"

అని నాకేసిచూసి కళ్ళనీళ్లు పెట్టుకుంది

"అదేమిటి కాంచనమాలా! రోజంతా ఎంతో ఉత్సాహంతో తిరిగి ఇంతలో ఇలాగ మారిపోయావు! ఈ వేళ సాయంత్రం నేనిచ్చిన ఔషధం పుచ్చుకున్నావా? ఎవరినైనా వైద్యుణ్ణి పిలిపించమన్నావా?"

అని బాగా కంగారుపడుతూ అడిగాను. కాంచనమాల పెదవిపై ఒక చిరునవ్వు మెరిసింది:

"ఇంకా నాకు వైద్యులెందుకమ్మా! ఇక అంతా అయిపోయింది.. చంద్రవర్మ నొకమారిక్కడికి పిలుచుకురాగలవా?"

అని వినబడీ వినబడనట్టు బాగా నీరసంగా అడిగింది

"ఎందుకలా గంటున్నావు! నేనిచ్చిన ఔషధం పుచ్చుకున్నావా? లేదా? దానితో నీకు బాగా నయమవుతుంది!" అని వణికిపోతూ అడిగాను:

"ఆఁ పుచ్చుకున్నాను. కాని అది ఔషధం కాదు! విషం!"

అని కాంచనమాల తనపక్కనే ఉన్న ఔషధపాత్రకేసి నీరసంగా వేలెత్తి చూపించింది. అది నేనిచ్చిన ఔషధం కానే కాదు! కాంచనమాల చెప్పినట్టది విషమే! ఎక్కడ సంపాదించిందో! మరి ఆమె ఆ పాత్రలోని విషం సగంవరకు తాగివేసింది. నాకింక కాళ్లాడలేదు:

"ఎంతసేపైంది?"

"ఇప్పుడా! అప్పుడే చాలాసేపయింది"

అని కాంచనమాల మరి కళ్లుకూడా తెరిచే ఓపిక లేక నెమ్మదిగా కళ్లు వాల్చింది అప్పటికే ఆమె కంఠస్వరం బాగా నీరసించిపోయింది

౮

నాకా ప్రత్యుత్తరంతో నవనాడులూ కుంగిపోయాయి. ఏమి చెయ్యడానికీ పాలుపోలేదు. కాని నాపాదాల ప్రయత్నంగా నన్ను చంద్రవర్మ దగ్గిరికి తీసుకు వెళ్ళిపోయాయి. నేనతన్ని గబగబా లేపి సంగ్రహంగా జరిగినదంతా చెప్పాను. అతడు నేనుకలిసి వెంటనే కాంచనమాల శయ్యదగ్గిరికి పరుగెత్తుకు వచ్చాము. నేనతనితో త్వరగా విషవైద్యుల నెవరినైనా పిలిపించమని చెప్పాను.

కాని ఏం లాభం! అప్పటికే వ్యవహారం అంతా మించిపోయింది. అక్కడనించి కదలిపడితే ఇక ఆ ఘడియలలో కాంచనమాలను చూచే అదృష్టంకూడా దాటిపోతుం దేమోనని చంద్రవర్మ చాలా భయపడ్డాడు. ఆ మాటే మెల్లిగా నాతో అన్నాడు.

అంతే! చంద్రవర్మ మరి మాటాడలేదు. అంతలోనే మా ఇద్దరి అడుగుల సవ్వడీ విన్న కాంచనమాల హఠాత్తుగా కళ్లు తెరిచింది. అప్పటికే ఆమె నేత్రాలు, ఆమె శరీరం అంతటా శైథిల్యం కమ్ముకుంది

కాని ఆమె నేత్రాలు, ఆమె చూపులు అలాగే జాజ్వల్యమానంగా నిలిచి వెలిగాయి! చంద్రవర్మను చూసీ చూడగానే ఆమె నేత్రాల్లోనే కాక ముఖంలో కూడా ఆనంద చైతన్యం కలకలలాడింది!

ఆ ఆఘాతంతో చంద్రవర్మ శిలా ప్రతిమలా అలాగే నిలబడిపోయాడు! అంతలోనే అతనికేమితోచిందో! కాంచనమాల సగం తాగివిడిచిన విషపాత్ర చేత దొరకబుచ్చుకుని ఒక్క గుక్కలో అదంతా తాగివేశాడు.

నేను కాంచనమాల మీద మమకారం కొద్దీ ఆమె వైపే చూస్తూ అలాగే ఆశయ్య పక్కనే కూలబడిపోయాను. అంతే గాని చంద్రవర్మ అలాగ సాహసిస్తాడని కలలో కూడా అనుకోలేదు. లేకపోతే నేను ముందుగా కొంచెం జాగ్రత్తపడి ఉందును. ఏమైనా గతి జల సేతుబంధనంవల్ల ప్రయోజన మేమిటి?

అటు పిమ్మట చంద్రవర్మ వంటనే కాంచనమాల శయ్యమీద కూర్చుని ఎంతో ఆప్యాయంగా ఆమెశిరస్సుతన ఒడిలో పెట్టుకున్నాడు. ఒళ్లు తెలియని ఆవేశంతో ఆమె నేత్రాలపై ముద్దుల వర్షం కురిపించాడు. ఆ స్పర్శానందంతో తిరిగి కాంచనమాలకు చైతన్యం కలిగిందేమో! ఆమె అతన్ని గాఢంగా కౌగలించుకుని అతని నుదుటపై శాయశక్తులా గట్టిగా ముద్దుపెట్టుకుంది చంద్రవర్మ తిరిగి ఆమె నేత్రాలు రెండు అదిమి గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు అంతే! ఆ ఆనంద పారవశ్యంలోనే కాంచనమాల నేత్రాలు రెండు శాశ్వతంగా మూసుకుపోయాయి.

అది చూస్తూనే చంద్రవర్మ స్పృహ తప్పి ఆ పక్కనే ఒరిగిపోయాడు ఇదంతా నీతో చెప్పడానికి కొంతసేపు పట్టిందిగాని ఒకటి రెండు నిమిషాల్లోనే అంతా జరిగిపోయింది!

నాకాక్షణంలో చంద్రవర్మ ప్రాణాలైనా రక్షించాలని అనిపించింది. వెంటనే ఆ విషయం భవంతిలో ఉన్న విక్రమవర్మ తల్లిదండ్రులకు తెలియజేశాను. అంతవరకు వారంతా కాంచనమాలకు బాగా నింపాదిగా ఉన్నదిగదా, అనే భ్రమలోపడి సుఖంగా నిద్రపోతున్నారు

వెంటనే లేచి వారందరు ధారానగరంలోని విషవైద్యుల ఇళ్లకు పరుగులు పెట్టారు.

అప్పటికప్పుడే రాత్రి మూడోయామం సగంవరకు గడిచింది. పోయింది. అంత అపరాత్రివేళ నిలుచున్నపాటుగా విషవైద్యులెక్కడ దొరుకుతారు!

అయినా తెలతెల్లవారే వేళ ఒకరిద్దరు విషవైద్యులు వచ్చారు. అప్పటికి చంద్రవర్మ ఇంకా కొనఊపిరితో మూలుగుతూనే ఉన్నాడు విషవైద్యులు శాయశక్తులా వైద్యాలు చేశారుగాని చివరికేమీ ప్రయోజనం కలగలేదు చంద్రవర్మ మూసినకళ్లు మరి తెరవలేదు అలాగే ప్రాణాలు విడిచాడు.

అప్పటికింకా తెల్లవారలేదు. ఇంట్లో ఉన్నవారందరు ఒళ్లెరగని శోకావేశంతో

## 'ఎందుకేనా మంచిదని'

దొంగతనం చేశాడన్న నేరంపై ఒక ఆసామిని కోర్టులో హాజరుపరచారు. ముద్దాయి తరఫు న్యాయవాది అద్భుతంగా వాదించాడు చివరకి నిందితుడు నిర్దోషి అని మేజస్ట్రేటు తీర్పు నిచ్చాడు.

కోర్టు అవతల, న్యాయవాదికి, ముద్దాయి కృతజ్ఞత తెలుపుకున్నాడు. చివరకి "సెలవండి తాపీగా తమ దర్శనం చేస్తాను" అన్నాడు

"మాడు బాబూ కాస్త తెరిపి చేసుకుని పగటిపూట పరామర్శకి రా సుమీ" అన్నాడు దూరదృష్టిగల న్యాయవాది

# ★ గాఢానురాగం ★

ఎలుగెత్తి అంగలారుస్తూ దుఃఖిస్తున్నారు. నాకసలంతా ఏదో మహా భయంకరమైన పీడకలలా కనిపించింది. ఎందుచేతనో ఆ సమయంలో నాలో దుఃఖం అంతా స్తంభించిపోయింది. దానితోబాటు శరీరంమీది స్మారకంగా కూడా తప్పిపోతున్నటనిపించింది.

నేనలాగే జీవచైతన్యం లేకుండా పడి ఉన్న కాంచనమాలా చంద్రవర్మల ముఖాలవైపు చూస్తూ కూర్చుండిపోయాను. అక్కడి దీపంకూడా వారిద్దరి ముఖాలు కేసీ నిశ్చలంగా చూస్తున్నట్లే కనబడింది

కాని ఆ ముఖాలు చూస్తూంటే నాకెంతసేపటికీ వారిద్దరు మరణించారనే నమ్మకమే కలగలేదు మరణించినా వారి ముఖాలలో ఆనందసౌరభ్యం అలాగే తాండవించింది. వారి పెదవుల పై చిరునవ్వేంగే వాడని దివ్య పారిజాతంలా మెరిసింది! వారిద్దరి ముఖాలు మృత్యుదేవతను చూచి చిరునవ్వులు నవ్వుతున్నట్లుగానే కనిపించాయి

ఎండ కన్నెరగక ఐశ్వర్యాలతో తులతూగుతూ కళ్లుమూసినవారి ముఖాలెన్నో నేను చూచాను. మరణించిన ఉత్తర క్షణంలోనే వారి ముఖాలత్యం భయంకరంగా మారిపోయాయి. కాని కాంచనమాలా చంద్రవర్మల ముఖాల్లో ఎక్కడా విషాదచ్ఛాయా లేశమైనా పొడగట్టలేదు. ఆ అద్భుతఘట్టం నాకీ క్షణానికికూడా కళ్ళకు కట్టినట్టుగానే కనిపిస్తూంది."

అని అపరాజిత ఒకటిరెండు నిమిషాలవరకు అలాగే కూర్చుండిపోయింది. రత్నావళి ఆ విషాదగాథవిని ఉస్సురని ఒక దీర్ఘనిశ్వాసం విడిచిపెట్టింది. తరవాత ఏదో ఆలోచిస్తూ కూర్చుంది. అంతలో అపరాజిత మళ్ళీ తనగాథ మొదలుపెట్టింది:

"రత్నావళీ! వివాహమైనప్పటి నించీ కాంచనమాల ఎంతటి దురంత వేదన అనుభవించింది! విక్రమ వర్మ అనురాగం చవిచూచిన కొద్దీ ఆమెలోని ఆ యాతన మరింతగా ఇనుమడించింది.

చంద్రవర్మమీది మమకారం అంతా మల్లించు వేసుకోవాలని ఆమె ఎంతైనా ప్రయత్నించింది. భర్త మనస్సు నొప్పించకూడదని తన మనస్సాయన పాదాలపై నిలుపుకోవాలనీ ఆమె ఎంతగానో ప్రయత్నించింది! కాని అలాగ ఎంతగా ప్రయత్నించినా అది సాధ్యంకాలేదు. ఆ నిరంతర యాతనవల్లనే ఆమెలో అలాంటి అసాధ్య వ్యాధి ప్రవేశించి ఆ విధంగా ఆమె జీవచైతన్యం అంతా దహించి వేసింది!

ఎన్ని మారులు నొక్కి నొక్కి ప్రశ్నించినా ఆమె తన హృదయం దుఃఖం ఎన్నడు నాతో వెళ్ళబోసుకోలేదు! ఎంత సన్నిహితంగా అడిగినా ఒక్క చిరునవ్వు నవ్వి ఊరుకునేది అంతే! చివరి రోజుల్లో ఆమె కేవలం నరక యాతనే అనుభవించిందనుకో! ఇక మరి ఆయాతన భరించలేక ఆవిధంగా విషం తాగి హాయిగా కన్ను మూసింది. కాంచనమాలను చిన్నప్పటినించీ నా కన్న కూతురుకన్నా ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్నాను. చివరికామె జీవితం అలాగయి పోయింది"

ఆ పైన అపరాజిత గద్గద స్వరభారంతో మరి మాట్లాడలేక పోయింది. ఒక్క నిమిషం సేపాగి మళ్ళీ మొదలు పెట్టింది:

"రత్నావళీ! కాంచనమాల జీవితం తలుచుకున్నప్పుడల్లా ఎవరైనా ఇద్దరు అన్యోన్యానురాగంతో సుఖిస్తూంటే దైవం కూడా అదిచూచి ఓర్వలేడనే అనిపిస్తుంది. లేకపోతే కాంచనమాలా చంద్రవర్మల వివాహాని కన్ని విఘాతాలెందుకు రావాలి? వారిద్దరి జీవితాలు చివరి కలాగెందుకు బుగ్గి అయిపోవాలి!

వీరిద్దరి మాటేమిటి! ప్రపంచంలో ఎక్కడ చూచినా ఇంతే! స్త్రీ పురుషులలో ఒకరికి ఎవరి మీదనైనా ఇంకొకరిమీద బాగా మమకారం కుదిరిందనుకో! ఆ రెండవ వారికి తిరిగి వారిమీద అనురాగం కలగనేకలగదు! ప్రపంచంలో చాలా చోట్ల జరిగేదింతే. ఒక వేళ ఎవరికైనా ఇద్దరి మధ్యన గాఢానురాగం కలిగిందనుకో! వారిద్దరికీ చివరికి వివాహమే జరగదు! ఒక వేళ బ్రహ్మాండం మీద అలాంటి వివాహమే జరిగినా అది ఆట్టే కాలం నిలవదు! ఆ ఇద్దరిలోను ఎవరో ఒకరు మరణించడమో లేకపోతే మరేదో విడ్డూరమో జరుగుతుంది అంతే!

ప్రపంచంలో అందరు అనురాగాలనీ మమకారాలనీ ఊరికే తల్లక్రిందులై పోతారు గాని అసలు అనురాగాలు లేనివాళ్ళే హాయిగా సుఖపడతారని అనిపిస్తుంది. ఒక వేళ ఎవరికైనా మరి ఎవరి మీదనైనా కొంచెం అనురాగం కలిగిందంటే అది ఏదో విధంగా గుండెల్లో ఒక పెద్ద కుంపటిలా మారిపోయిందన్నమాటే! ఇంకా ఎక్కువ గాఢానురాగమే కలిగిందంటే దానితో ఆ మనిషి బతుకంతా బుగ్గి అయిపోయినట్లే!

నిజంగా అసలు అనురాగం అంటే ఏమిటో తెలియని వారే అదృష్టవంతులు! ఆలోచించగా ఆలోచించగా నాకలాగే తోస్తూంది."

అని అపరాజిత ఏదో ఆలోచిస్తూ కథ అంతటితో నిలిపివేసింది. అది గమనించి రత్నావళి మెల్లిగా నిట్టూర్చి అడిగింది:

"అయితే విక్రమవర్మకు భార్యను ఆవిధంగానైనా చూచే అదృష్టం కలిగిందా?"

అపరాజిత సమాధానం చెప్పింది:

"అదీ చెబుతున్నాను! ఆ మరునాడు ఝాముపొద్దెక్కేసరికి విక్రమవర్మ విశాలాపురం నించి రాజవైద్యుల నిద్దరిని వెంటబెట్టుకువచ్చాడు. ధారానగరంలో అడుగుపెట్టగానే అతని కావిషాద వార్త కొంచెం చూచాయగా తెలిసింది. అంతేగాని స్పష్టంగా ఏమి జరిగిందో తెలియలేదు. అది విన్నవెంటనే అతడు ఉరకలు వేసుకుంటూ భవంతి గుమ్మంలో అడుగు పెట్టాడు.

—సశేషం.


అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్ పౌడరు & స్నో



గగనకుసుమమువంటి ఈ అపూర్వ సౌందర్యోపకరణములు విజయా కెమికల్సు వారి సుదీర్ఘ పరిశోధనా ఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్సువల్ల పరిమళ ద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి పీటి ఉపయోగమువల్ల సౌందర్యమును, ముఖవర్చస్సును యినుమడింపచేయును ఉపయోగించిన అతి శీఘ్రకాలములోనే పీటి గుణమును మీరు గమనింపగలరు నేడే ఉపయోగింపుడు.

విజయా కెమికల్స్, మద్రాసు-7.

ఏజెంట్లు: దుర్గా ఏజెన్సీస్, విజయవాడ.

# గాఢానురాగం

(గతసంచిక తరవాయి)

౯

అంతవరకు అతిశ్రద్ధగా కథ విన్న రత్నావళి ఆత్రంగా అడిగింది

ఆ తరవాత ఏమి జరిగింది?"

అపరాజిత రత్నావళివైపోకమారు పరిశీలనగా చూసి మిగిలిన కథ పూర్తి చేసింది.

"రత్నావళీ! ఇక జరగడానికేమి ఉంది! విక్రమవర్మ భవంతిలోపలి గుమ్మంలో అడుగు పెడుతూనే కాంచనమాలా చంద్రవర్మల మృత శరీరాలకేసి చూసి క్షణకాలం నిశ్చలంగా నిలబడిపోయాడు!

నేనతడు కూడా ఏదైనా సాహసానికి పాల్పడతాడేమోనని అక్కడ నిలబడిన వారందరితోను కొంచెం అతన్ని జాగరూకతతో కనిపెట్టి చూస్తూండవలసిందని మెల్లిగా హెచ్చరించాను

కాని వారెవరు నా మాట లక్ష్యపెట్టలేదు "పరాయిపురుషుని ఒడిలో ప్రాణాలు విడిచిన భార్య కోసం అంత ప్రాణాలు విడవవలసినంత అగత్యం ఏమి వచ్చింది!"

అని నా మాటనిస్సారంగా ఈసడించి వేశారు.

నేనప్పుడు వారన్నది నిజమేనని విక్రమవర్మ కంతగా సాహసించవలసినంత అగత్యమేమీ లేదనీ అనుకొన్నాను అప్పటికి నా మనస్సు కొంచెం కుదటబడింది

విక్రమవర్మ వైఖరిలో కూడా పెద్దమార్పేమీ గోచరించలేదు. తరవాత ఒకటి రెండు గడియలు గడిచిపోయేసరికతడు కేవలం తటస్థ వైఖరే అవలంబించినట్లు కనిపించాడు

ఒకరిద్దరు దగ్గిర బంధువులతని మీద విరుచుకు పడిన ఆపదకతిస్నేహంతో ఆప్యాయంగా ఓదార్చబోయారు కాని అతడు వారి ఓదార్పులన్నిటికి చిక్కని చిరునవ్వులతోనే సమాధానాలు చెప్పాడు పైగా అతడే వారినందరినీ ఓదార్చడం మొదలు పెట్టాడు. జరిగినది తనకేమి పట్టనట్టుగా నిర్లిప్తంగా మాట్లాడాడు.

ఇంకొక విచిత్రం! మధ్య మధ్యన మాటల సందర్భంలో ఛలోక్తులు కూడా విసరడం ప్రారంభించాడు భవంతిలో ఉన్న వారంతా కాంచనమాలా చంద్రవర్మల దుర్మరణాలు తలుచుకొని గొంతెత్తి విలపిస్తూంటే స్వయంగా తానే వారినందరినీ ఓదార్చాడు

అతని ధోరణిచూచి నేను నా కళ్ళే నమ్మలేక పోయాననుకో! ఒక్క నేనన్నమాటేమిటి? అక్కడికి వచ్చిన ఇరుగుపొరుగు వారంతా అతని గుండె నిబ్బరం చూచి ఎంతైనా ఆశ్చర్యపోయారు.

చివరికి విక్రమవర్మే స్వయంగా కాంచనమాలా చంద్రవర్మల మృత శరీరాల దహన సంస్కారాలకు కావలసిన ఏర్పాట్లన్నీ చేయించాడు. అవన్నీ అయిపోయిన తరవాత కూడా అతనిలో మార్పేమీ కనిపించలేదు ఆ తరవాత తరవాత అతడు మరింత నిర్లిప్తుడుగా ఉన్నట్లు కనిపించాడు. పరామర్శించడానికి వచ్చిన వారందరితోను నవ్వుతూ మాట్లాడాడు. అంతే గాని ఆ రోజంతా చివరికొక చిన్ని నిట్టూర్పైనా విడిచి పెట లేదు!

"రత్నావళీ! మగవారెంతకైనా తగినవారే! అతడు కనక అలాగ కొండంత

## ప్రాచీన గాథాలహరి

ధైర్యంతో నిలబడ్డాడు గాని మరెవరైనా అయితే ఆ క్షణంలోనే గుండె పగిలి చనిపోవలసిందే! అసలే మగవారిది రాతిగుండె! అందులోను విక్రమవర్మ సంగతి మరి వేరే చెప్పనే అక్కరలేదు!

ఆ వేళ సాయంత్రం మరి భోజనాలెవరికి సయిస్తాయి! అయినా విక్రమవర్మ తన తల్లిదండ్రులు మిగిలిన బంధువులు ఏదేనా కొంచెం ఫలహారమైనా చేసేదాకా విడిచి పెట లేదు ఆనాడు రాత్రి వారంతా విశ్రమించిన దాకా అతడు లోపలికి వెళ్లి విశ్రమించనే లేదు!

అందరు విశ్రమించిన తరవాత నేనుకూడా ఆ భవంతిలో ఒకమూల కొంగు పరుచుకొని పడుకున్నాను నాకారాత్రి తెలవార్లూ నిద్రపట్టనే లేదు! ఆ వేళ జరిగిన బీభత్సం అంతా నా కళ్లకెదురుగా జరిగిపోతున్నట్లు కనిపించింది

అందులోను విక్రమవర్మ గుండెనిబ్బరం తలుచుకున్న కొద్దీ నాకు మరింత ఆశ్చర్యమేసింది. తరవాత తెలతెల్లవారే వేళ నాకొక కోడి కునుకు పట్టింది అలా ఎంతసేపు కన్నుమూశానో నాకే తెలియదు.

హఠాత్తుగా నాకొక పెద్ద మూలుగు వినిపించింది. ఉలిక్కిపడి లేచాను. మొట్టమొదట ఆ మూలుగెక్కడనించి వచ్చిందో తెలియలేదు అంతలో ఆ మూలుగు మరింత దారుణంగా వినిపించింది. అది ఆ పక్క గదిలోనించే బయలుదేరినట్లు వినిపించింది నేనాగదిలోకి పరుగెత్తాను.

అంతలో భవంతిలోని వారంతా ఆ మూలుగువిని అక్కడికి పరిగెత్తుకవచ్చారు. మా కళ్ళకెదురుగా విక్రమవర్మ రక్తం మడుగులోపడి అటు ఇటు దొరలుతున్నాడు గుండెలో దంతపు పిడివరకు అతని చేతిబాకు గుచ్చుకుపోయింది క్షణంలో మాకదంతా బోధపడిపోయింది. కొందరు తొందర తొందరగా వైద్యులకోసం పరుగులు పెట్టారు మరికొందరు కాళ్లాడక అక్కడే కూలబడిపోయారు

విక్రమవర్మ తల్లిదండ్రులిద్దరు అతనిమీదికి ఒరిగి కంటికీ మంటికీ ఏకధారగా విలపించడం మొదలు పెట్టారు పాపం అతని తల్లి అతని దారుణ సాహసానికెంత విలపించిందని!

"నాయనా నీవింతపని చేస్తావని కలలో కూడా అనుకోలేదురా!" అని ఏమేమో జ్ఞాపకం తెచ్చుకొని అనేకవిధాల వలవలా వాపోయింది నే నామెపక్కన కూర్చుని ఎన్నోవిధాల ఓదార్చాను.

పాపం! విక్రమవర్మ కంతవరకు శరీరం మీది స్పృహతప్పిపోలేదు. అలాగే కళ్ళప్పగించి కొంతసేపటవరకు రెప్పవాల్చకుండా తల్లివైపు చూచాడు తరవాత లోలోపలికి మునిగిపోతున్న క్షీణస్వరంతో ఆమె నోదార్చాడు. తరవాత ఒక్క నిట్టూర్పు విడిచి పెట్టాడు:

"అమ్మా! కాంచనమాలే లేకపోయిన తరువాత మరి నేను బ్రతికిమాత్రం ప్రయోజనమేమిటి?"

ఆతరవాత అతని కనుగొలుకులలో రెండు

పి. గణపతిశాస్త్రి

కన్నీటిబిందువులు జారాయి అతని చుట్టూ ఉన్నవారా మాటలు విని అతనికి సంధి౦ చిందని అనుకున్నారు.

తరవాత క్రమక్రమంగా అతనికి స్పృహ తప్పిపోయింది. వైద్యులువచ్చి శాయశక్తులా వైద్యాలు చేశారుగాని అప్పటికే శరీరం లోని రక్తం అంతా బాగా క్షీణించి పోయింది. వైద్యులు వచ్చిన తరవాత అతి డు అరగడియకన్న ఎక్కువసేపు జీవించ లేదు.

నేను నాచేతులారా పెంచిన కాంచన మాల జీవితంఅంతా చిట్టచివరికి ఆవిధంగా తెల్లవారిపోయింది ఆ ఇద్దరకూడా చివరి కలాగ దారుణ మృత్యువుపాలై పోయారు.

## ౧౦

అని అపరాజిత ఒక్క వేడినిట్టూర్పు విడిచి రత్నావళి ముఖం కేసి చూస్తూ కూర్చుండిపోయింది. అలాగ ఒక నిమిషం సేపు మౌనం అవలంబించి మెల్లిగా అడి గింది:

"రత్నావళీ! నేను చెప్పినకథఅంతా తు. చ. తప్పకుండా జాగ్రత్తగా విన్నావా?"

"ఆ విన్నాను."

"అయితే అడగనా ?"

"ఏమిటది?"

"కథ చెప్పినతరవాత నిన్ను కొన్ని ప్రశ్న లడుగుతానని అన్నానుగా! అప్పుడే అదంతా మరిచిపోయావా ?"

ఆ మాటతో రత్నావళి వెన్నుపై ఎవరో గట్టిగా చరిచినట్లయింది అంతవరకు అత్యా సక్తితో ఆ కథ ఆలకిస్తున్న రత్నావళికి కథా ప్రారంభానికి మొట్టమొదట అనుకున్న విష యాలన్నీ హఠాత్తుగా స్ఫురణకువచ్చాయి:

"జ్ఞానేను ! మరిచిపోయాను. అన్నట్లు ఈ ప్రశ్నలన్నీ ఎంతసేపు పడతాయి ?"

"ఎంతోసేపా ? అసలు నిన్నింక అడిగేది ఒకేఒక ప్రశ్న. అంతే!"

"అయితే నేను పరీక్షలో నెగ్గినపక్షంలో నీ వన్నమాట తప్పకుండా నిలబెట్టుకోవాలి మరి !"

అని రత్నావళి బింకంగా అపరాజితకేసి చూసి గట్టిగా రొక్కాయించింది:

"ఓ అలాగే! తప్పకుండా నామాట నిల బెట్టుకుంటాను నేను మాట ఇచ్చినట్టుగా స్వయంగా నిన్ను నాగరశ్రేష్ఠి శయ్యా గారం ద్వారందాకా తీసుకుపోతాను ఒక వేళ ఈ పరీక్షలో ఓడిపోయిన పక్షంలో నీవు నీవన్నమాట నిలబెట్టుకుంటావా?"

"అందుకు సందేహమేమిటి? తప్పకుండా అలాగే నిలబెట్టుకుంటాను."

"ముమ్మాటికీ నిశ్చయమేనా ?"

అపరాజిత మరింతగా రొక్కాయించి అడిగింది.

"ఆ ముమ్మాటికీ నిజమే !"

"అయితే పరీక్ష చెయ్యనా?"

"చెయ్యి!"

అని రత్నావళి మేలిముసుగు నఖశిఖపర్యం తము కప్పుకుని బింకంగా కూర్చుంది. అపరా జిత పరీక్షించింది:

"రత్నావళీ! నేను చెప్పినకథ అంతా జాగ్రత్తగా విన్నావుగదా! కాంచనమాలా చంద్రవర్మ విక్రమవర్మల అనురాగాలలో ఎవరిది గాఢానురాగమో కొంచెంఆలోచించి సమాధానం చెప్పగలవా?"

"చెబితే!"

"నీ పరీక్ష అయిపోయిందన్నమాటే! నీది గాఢానురాగమున్నమాటే! నీవే పరీక్షలో నెగ్గావన్నమాటే!"

"అంతేనా?"

"అంతే!"

తరవాత రత్నావళి ఒక క్షణకాలం ఆలో చించి పకపక నవ్వింది.

"ఎందుకలాగ నవ్వుతావు?" అని అపరా జిత ఎంతో ఆశ్చర్యంగా అడిగింది. రత్నా వళి సమాధానం చెప్పింది:

"ఏమిలేదు! ఇంత చిన్న ప్రశ్నకోసం నీవు చేసిన ఆర్భాటం తలుచుకుంటే నాకు నవ్వాగలేదు!"

"నిజమే! నీవన్నట్టు నేనడిగింది చాలా చిన్న ప్రశ్నే. పోనీ దానికేనా సమాధానం చెబితే చాలులే! త్వరగా సమాధానం చెప్పాలి మరి!"

రత్నావళి కనురెప్పపాటు లేకుండా అపరాజితకేసి చూస్తూ సమాధానం చెప్పింది:

"దీనిలో అంతలోతుగా ఆలోచించవల సింది ఏముఉంది. ఆ ముగ్గురి అనురాగాల లోను కాంచనమాలదే గాఢానురాగం! అవునా?"

"ఎందుచేత?"


అపరాజిత సూటిగా అడిగింది.

"ఎందుచేతేమిటి? ముందుగా నేను చెప్పిన సమాధానం అవునో కాదో తేల్చి చెబితేనేగాని నేను నా కారణం చెప్పదలుచు కోలేదు! ముందుగా నే నడిగిన దానికి సమాధానం చెప్పు" అని అపరాజిత సమాధానం చెప్పేదాక రత్నావళి అలాగే బుంగమూతి పెట్టుకుని కూర్చుంది.

అపరాజిత ఒక్క నవ్వు నవ్వి క్షణ కాలం అలాగే మౌనం అవలంబించి సమా ధానం చెప్పింది


# మలబద్ధకము

## మిమ్ము క్రుంగదీయుచున్నదా?




ఔను, మలబద్ధకము చాలా బాధకలిగించు వ్యాధి అది మిమ్మ క్రుంగదీస్తుంది, మాంద్యం కలిగిస్తుంది. నిరుత్సాహం చేస్తుంది అయినా కూడా ప్రపంచంలో అతిబాధ ప్రజలు ఒక్కదినం కూడా బాధ పడలేదు ఇందుకు కారణం అతి సులభమైన, నమ్మకమైన మందు బ్రూక్‌లాక్స్ కనిపెట్టుట! రుచికరమైన యీ చాకొలెట్ భేదిమందు, మల విసర్జనం మామూలుగా కలిగించి, మీ శరీరంలోని అపరిశుద్ధమును తీసివేయును నిద్రకు ముందు ఒక చిన్న ముక్క తినకాని, దీనివలన కలిగే లాభాన్ని మరునాడు అనుభవించండి మీరు ఎక్కువ ఉత్సాహంగా, చలాగ్గా, శక్తివంతంగా వుండగలరు, మీరు చాలా మెరుగుగా కన్పిస్తారు

బ్రూకలాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును
(వెష్ట మిడిక్షర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి నిర్మాణము)

ఏజంట్లు:
ఓరియంటల్ మర్కెంటైల్ ఏజన్సీ.
మద్రాసు-1
బ్రాంచి 17/117, నాగేశ్వర రావురోడ్, విజయవాడ-2

"వెర్రి దానా! నీవు చెప్పినవానికి కారణమేదో చెప్పనిదే నీది సరియైన సమాధానం అవునో కాదో నిరయించడ మెలాగ? అందుచేత నే ముందుగా నిన్ను కారణం చెప్పమని అడుగుతున్నాను! తెలిసిందా?"

అని గద్దించి అడిగింది రత్నావళికిక సమాధానం చెప్పక తప్పలేదు

"ఓహో! అలాగా అయితే చెబుతున్నాను వినుమరి! ఇంకొకరి మీద ఎంతటి అనురాగం కలిగినా మనం అదంతా అతిగుంభనగా దాచివేసుకుంటాము. కాంచనమాల వంటి శీలవతి తన భాగ్యభోగ్యాలు గౌరవ మర్యాదలు, అన్నీ విడిచివేసి చంద్రవర్మనాపిథంగా వలచింనంటే అది ఎంతో గొప్ప గాఢానురాగమై ఉండాలి

అదిగాక అంతఆప్యాయంగా చూచుకునే భర ఉన్నా చంద్రవర్మపై అనురాగం కొదీ పంచప్రాణాలు అలాగ తృణప్రాయంగా విడిచివేసిందంటే, అది ఎంతో గొప్పఅనురాగమై ఉండాలి అందుచేత నే అముగ్దురిలోను ఆమెదీ గాఢానురాగమని అన్నాను దానికేమిగాని, నిజంగా కాంచనమాల చాలా అదృష్టవంతురాలు! మనసారా వలచిన వారి ఒడిలో హాయిగా కళ్లు మూసే మహాభాగ్యం ఎంతమందికి కలుగుతుంది!"

అని రత్నావళి ఇంకా ఏదో మాట్లాడబోయింది. అంతలో అపరాజిత హఠాత్తుగా ప్రశ్నించింది

"రత్నావళీ! సరేలే! దానికేమి! పోనీ నీహృదయంలో నాగరశ్రేష్ఠిమీదఅంతగొప్ప గాఢానురాగము కలిగిందని గుండె మీద చెయ్యివేసుకుని చెప్పగలవా?" ఆ ప్రశ్నతో రత్నావళి కెక్కడలేని ఉక్రోషము పొడుచుకొచ్చింది.

"అదేమున్నమాట! ఎవరి అనురాగం వారిది? దీనిలో ఒకరితో సాపత్య మేమిటి? .. దానికేంగాని ముందుగా నేనడిగినదానికి సమాధానం చెప్పు! నేను నీ పరీక్షలో గెలిచానా? లేదా?... లేనిపోని ప్రశ్నలతో కాలయాపన చెయ్యాలని చూస్తున్నావా? నేనామాత్రం గ్రహించలేననుకొన్నావా? ముందుగా నా ప్రశ్నకు సమాధానం చెప్పు!"

అపరాజిత కిక సమాధానం చెప్పక తప్పలేదు.


"రత్నావళీ! నీ సమాధానం తప్పిపోయింది! నీవుపరీక్షలో పూర్తిగా ఓడిపోయావు!"

"ఎందుచేత?"

"కారణం చెప్పి అది నీచేతే ఒప్పిస్తాను! చెప్పమన్నావా?"


# చూడండి మెక్లీన్సు దంతాల్ని ఎంత చక్కగా శుభ్రపరుస్తుంది!

పరిష్కరించడానికి సాధ్యంకాని చాలకఠిన సమస్యను ఈ మూడు టీ కప్పులు నిరూపిస్తున్నవి అవే పళ్లు అనుకోండి వాని ముందుభాగాల్ని శుభ్రం చేయవచ్చు వెనుక భాగాల్ని శుభ్రపరచవచ్చుకాని ఆ పళ్ల మధ్యనున్న సందుల మాటేమిటి? అవి మామూలుపద్ధతిలో తోమటానికి అందేవి కావు అత్యంత అపాయకరమైన విష క్రిములు అక్కడే దాగివుంటాయి పళ్ల అందాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకో దలచిన వారంతా, ఎప్పటికీ ప్రమాదకరమే అయిన 'లైపాయిడ్స్'ను గురించి తప్పక చదివి తెలిసికోవాలి



మెక్లీన్సు, మామూలుపద్ధతిని తోముటలో అందని అపాయకరమైన చోట్లకు సూటిగా చొరబడి శుభ్రపరచును.

## దంతక్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది అదే

మీ పళ్లమీద ఏర్పడిన జారుపొరలో కొన్ని కొవ్వు పదార్థములున్నవి దీనినే 'లైపాయిడ్స్' అని దంత వైద్యులు నిరూపించి యున్నారు దీనిని ఎంతబాగా తోమినా పోవు ఆ పొరలోపలా వెనకా ఆమ్లాలు తమ భయంకరమైన పనిని సాగిస్తూనే వుంటాయి అవి మీ పళ్ల మెరుగును తినివేస్తూనే వుంటాయి ఆ దంతక్షయను అరికట్టడానికి తొలిమెట్టు ఈ లైపాయిడ్స్'ను క్రమం తప్పకుండా తొలగిస్తూనే వుండడం.

లైపాయిడ్స్ ని నిశ్శేషంగా తొలగించటానికి ఉన్న ఒక్కటే మార్గం, వానిని కరిగించివేయడం నోటనిండా నురగను కలిగించక బహు సున్నితముగాను. దాం మరక్షితంగా, అతి శీఘ్రంగా లైపాయిడ్స్ ను, సూటిగా సాధించే గుణమును మెక్లీన్స కలిగియున్నది. అదే దంత క్షయాన్ని అరికట్టుటకు అత్యంత ప్రధానమైనది

మెక్లీన్సను క్రమం తప్పక రోజుకు రెండు సార్లు ప్రతిరోజు వాడండి మరి, జ్ఞాపకం వుంచుకొనండి మెక్లీన్స ధావళ్యంగల దంతాలే ఆరోగ్యవంతమైన దంతాలు.




క్లోరోఫిల్ కలదిన్నీ లభిస్తుంది

MTY 41-TEL'

ఇటీవలి ఫిలిం న్యూస్ మరియు సంగీతము గల మెకేన్స ఫల్క్ రిమ్ ఝమ్ ప్రోగ్రాముకు రేడియో సిలోన్ 41 మీటర్లమీద ప్రతిసోమవారమున్ను రాత్రి 8½ గంటలనుంచి 9 గంటలవరకు వినుడు.

# ★ గాఢానురాగం ★

అని అపరాజిత మరింత బింకంగా రత్నావళిని బెదిరించింది.

ఆ బెదిరింపుతో రత్నావళి బాగా కంగారు పడిపోయింది ఎలాగో అలాగ నెగ్గి తీరాలనే తొందరలో బాగా ఆలోచించకుండా గబగబా నోటికి వచ్చినట్లు మాట్లాడింది

'అపరాజితా! అన్నట్టు కంగారుపడిపోయాను. కాంచనమాలది గాఢానురాగం కాదు చంద్రవర్మదే గాఢానురాగం. మొదటే చెప్పవలసిందిగాని కొంచెం పొరబాటు పడిపోయాను"

అని అపరాజిత చేతులు పట్టుకుని బతిమాలింది అపరాజిత పకపకమని నవ్వింది.

"రత్నావళీ! పోనీ అనుకుంటే ఈ సమాధానంలో కూడా తప్పిపోయావు! చంద్రవర్మదికూడా గాఢానురాగం కానేకాదు! ఆ ముగ్గురిలోను విక్రమవర్మదే గాఢానురాగం!"

రత్నావళి ఆ సమాధానంతో అప్పుడే నిద్రమేలుకొన్నట్లుగా నిర్ఘాంతపోయింది.

"ఎందుచేతనో సరియైన కారణం చెబితేనే గాని నేను నీమాట నమ్మేదిలేదు!"

"సరియైన కారణమే చెబుతాను! అది నీ చేతే ఒప్పిస్తాను అంతలోనే కంగారు పడిపోతావెందుకు! ఆ కారణం చెబుతున్నాను విను

"నిజంగా నీవు చెప్పినట్లు కాంచనమాల అనురాగం చాలా గొప్పదే! చంద్రవర్మ అనురాగంకూడా ఇంచుమించుగా అలాంటిదే

కాని వారిద్దరికీ చిన్నప్పటినించీ ఒకరొకరిమీద బాగా అనురాగం కలిగింది. అందుచేత వారిద్దరు ఒకరొకరికోసం ప్రాణత్యాగం చెయ్యడంలో అంతగా విడ్డూరమేమీ లేదు!

మరి విక్రమవర్మమాట! అతనికి మొట్టమొదట కాంచనమాలకు తనపై అంతగా అనురాగంలేదన్నమాట తెలుసును! అయినా అతడామెనే వివాహంచేసుకోవాలని పట్టుపట్టాడు

తరవాత రుగ్మతిసమయంలో కాంచనమాలకు చంద్రవర్మపై కలిగిన మమకారం అంతా అతనికి స్పష్టంగా తెలిసిపోయింది. అయినా అతని అనురాగం అణువంతైనా తగ్గిపోలేదు

చివరికామె చంద్రవర్మకోసం ప్రాణాలు విడిచివేసినా అతని అనురాగం పిసుమంతైనా తగ్గలేదు పైగా ఆమె లేకపోతే అతనికిక జీవితమే దుర్భరమని అనిపించింది కాంచనమాల చంద్రవర్మపై ఎంతటి మమకారం చూపించినా విక్రమవర్మ ఎన్నడు విసుక్కొనైనా విసుక్కోలేదు! బ్రతికి ఉన్నంతకాలము ఒక్కనాడు ఆమె మనస్సు నొప్పించలేదు

రత్నావళీ! కాంచనమాలా చంద్రవర్మల వంటి వారిప్రపంచంలో ఎంతమందైనా కనిపిస్తారు కాని విక్రమవర్మలాగ భార్యయెడల అనూయాలేశమైనాలేని అకళంక ప్రేమతో ప్రవర్తించేవారు చాలా అరుదుగా ఉంటారు అందుచేతనే అతనిది అందరికన్నా ఘనమైన గాఢానురాగమని అన్నాను తెలిసిందా? ఇంతకీ నేను చెప్పిన కారణంనీకు నచ్చిందా?"

అది విన్నతరవాత రత్నావళి వంచిన తల మరి మళ్లీ పైకెత్తలేదు చిట్టచివరికొక నిట్టూర్పు విడిచిపెట్టింది.

"అపరాజితా! నీ వన్నది నిజమేగాని నేనక్కడికి వెళ్ళకుండా చెయ్యడానికే నీ వింత పెద్ద పన్నాగం పన్నావు! ఆ పన్నాగం అంతా నాకీక్షణంలో తెలిసి పోయిందిలే"

అని రుసరుసలాడింది. అపరాజిత దానికి కూడా వెనువెంటనే సమాధానం చెప్పివేసింది:

"రత్నావళీ! నీవన్నట్లు నేను నిన్ను మోసగించడానికే ఈ కథ చెప్పి నిన్నలా పరీక్షలో ఓడించాననుకో! నిజంగా నీ మనస్సులో నాగరశ్రేష్ఠిమీద అంత వల్లమాలిన మమకారమే కుదిరితే చిన్నపిల్లలాగ నేను చెప్పే కథంతా ఇలాగ వింటూ కూర్చుంటావా? నామాటవినకుండా వెంటనే అక్కడికి పరిగెత్తి ఉందువు! అది లేకపోవడం వల్లనే అలాగ ఈ కథ అంతా చెవులొగ్గి వింటూ కూర్చున్నావు అంతే!"

దానితో రత్నావళికిక తిత్తో పెట్టి గుండెల్లో పొడిచినటయింది

నిజమేగాని 'నాకు నీవు చెప్పినదంతా వినగానే ఈక్షణంలోనే బయలుదేరి నాగరశ్రేష్ఠి భవంతికి వెళ్లిపోవాలని సంకల్పం బయలుదేరింది. ఇక నీవేమి చెప్పినాసరే! నేనన్నమాట తప్పినా సరే! నేనిప్పుడే బయలుదేరి వెళ్లిపోతున్నాను"

అని రత్నావళి తటాలున లేచినిలబడింది. అపరాజిత అలాగే కూర్చుని ఆమె చెయ్యి గట్టిగా పట్టుకుని కలకలా నవ్వింది.

రత్నావళి ఆశ్చర్యపోయింది

"ఎందుకలాగ నవ్వుతున్నావు!"

"ఏమీలేదు స్వామి కల్యాణమహోత్సవం అంతా అయిపోయింది ఆపైన మంగళసూత్రధారణం కూడా జరిగిపోయింది. నీ సంకేత సమయం దాటి పోయి అప్పుడే అరగడియ కావచ్చింది అయినా నీవీ విషయం గమనించనే లేదు! దీన్నిబట్టి కూడా నీ అనురాగం ఎలాంటిదో తెలిసిపోయింది కాని నీ మాటలు చూస్తే మాత్రం కోటలు దాటిపోతున్నాయి అదిగో స్వామి కళ్యాణమహోత్సవం ఊరేగింపప్పుడే మన ఇంటి ఎదటికివచ్చి వేసింది! అదిగో చూడు! ఇంత మంది జనంలోను, ఈ కాగడాల వెలుతురులోను ఇంకెక్కడికి వెడతావు!"

ఆ ఉత్సవం చూచి రత్నావళి అలాగే అపరాజిత దగ్గరకూలబడిపోయింది

"పోనీలే! ఇంత మాత్రంతో మించిపోయిందేముంది? ఈ వేళ కాకపోతే మరొకప్పుడు!" అని బింకంగా మూతి బిగించి ఆ ఉత్సవంకేసి చూసింది అయినా అపరాజిత అంతటతో విడిచిపెటలేదు.


"రత్నావళీ! మీ ఆయన నాలుగైదు రోజులలో వటంట అడుగుపెడితే సరికి ఇవన్నీ ఇట్టే మరిచిపోతావు! ఇంత వరకు నేను చెప్పిన దేదీ తప్పిపోలేదు! చివరికి ఇకే అంతే అవుతుంది!"

అని వ్యంగ్యంగా రత్నావళికేసి చూచి నవ్వింది

రత్నావళి పూర్తిగా పరాజయం పొందినా పైపైకి అపరాజితలాగే నటిస్తూ ఊరూరుమని గట్టిగానిట్టూర్చింది.

క్షణంలో స్వామి కళ్యాణోత్సవం కాగడాలవెలుగులో వారిద్దరి ముఖాలమీదజ్వాలల్లా మానంగా వెలుగుతూ తళతళా మెరిసిపోయాయి

—అయిపోయింది.






నారసింహ లేహ్యము
బంగారముతో చేరినది మేహము
నీరసము, విసృత్తువ వగైరా హరించి
బలము రక్తవృద్ధి కల్గించును 20తు
డబ్బీ రు. 3 4-0 పోస్టేజి రు 1-1-0
పి. సి. ఎ. అండ్ కో, (ఆయుర్వేద సమాజం)
పెరిదేపి (పోస్టు) — నెల్లూరు జిల్లా